



మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు : 12

## సింగరేణిలో అక్టోబర్ 2న గాంధీ జయంతి విజయదశమి సెలవు

### ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

### సింగరేణిలో అక్టోబర్ 2న సెలవుపై తొలగిన ఉత్కంట

**ంచిర్యాల ,29,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )బీ**




సింగరేణిలో అక్టోబర్ 2న గాంధీ జయంతి, విజయదశమి సెలవు . ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం. సింగరేణిలో అక్టోబర్ 2 న విజయదశమి గాంధీ జయంతి సెలవు నిర్ణయిస్తూ సింగరేణి యాజమాన్యం సోమవారం ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో విజయదశమి పండుగ సెలవును అక్టోబర్ 3 కు మార్చాలని సింగరేణి కార్మికులతో పాటు వివిధ కార్మిక సంఘాలు కోరుతున్న అంశానికి తెరపడింది. విజయదశమి మహాత్మా గాంధీ జయంతి పండుగలను వేతనంతో కూడిన సెలవు మంజూరు చేస్తున్నట్లు యాజమాన్యం స్పష్టం చేసింది. అక్టోబర్ 2న సెలవు రోజున విధులకు హాజరై నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగులకు మూడు రెట్ల వేతనాన్ని చెల్లిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.

# మ్రోగిన స్థానిక ఎన్నికల నగారా



### తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

### స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడు దల చేసిన ఎస్ఈసీ. అక్టోబర్ 9న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్

### రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు

### 31 జిల్లాల్లోని 565 మండలా ల్లో ఎన్నికలు... అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు

### అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తే దీల్లో పంచాయతీ ఎన్నికలు

### పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలు

### నవంబర్ 11న ఎంపీటీసీ, జె డ్పీటీసీ ఎన్నికల ఫలితాలు



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)**

ఎంతో కాలంగా ఎదురుచూస్తు న్న స్థానిక ఎన్నికల నగారామ్రో గింది. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వా హణకు గాను షెడ్యూల్ విడు దల అయింది. స్థానిక ఎన్నికల షెడ్యూల్ సోమవారం తెలంగా ణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వి డుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే అక్టోబర్ 9న స్థా నిక ఎన్నికల నోటిఫికేషన్ విడు దల కానుంది. రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎన్నికలు జరుగనున్నాయి. మూడు వి డుతల్లో పంచాయతీ ఎన్నికల ను నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాలలో 56 5 మండలాల్లో ఎన్నికలు జరు గనున్నాయి. అక్టోబర్ 23,27 తేదీలలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తారు. అక్టో బర్ 31న నవంబర్ 4, 8 తేదీ ల్లో పంచాయతీ ఎన్నికలు మూడు విడుతలుగా నిర్వహి స్తారు. పోలింగ్ రోజునే పంచా యతీ ఎన్నికల ఫలితాలు వెల్ల డవుతాయి. నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల ఫలితాలను విడుదల చేస్తారు. ఎన్నికల షెడ్యూల్ ఖరారు కా వడంతో ఇక పార్టీల నాయకు ల్లో హర్షం వ్యక్తం అవుతుంది. రిజర్వేషన్ లు తారుమారు అ యినప్పటికీ ఆశవాహుల్లో ఇం కా ఆశలు రేకెత్తు తునే ఉన్నా యి. గత కొంతకాలంగా అనేక మంది వివిధ పార్టీల నాయకు లు స్వచ్ఛంద సేవా కార్యక్రమా లు నిర్వహిస్తూ ఎన్నికలపై బో లెడు ఆశలు పెట్టుకొని అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ త రెండు సంవత్సరాల కాలం గా గ్రామీణ ప్రాంత ప్రజలను మచ్చిగ చేసుకోవడం కోసం ఎంతో తాప త్రాయపడ్డారు. చి వరికి తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించిన రిజర్వేషన్ లు వారి ఆశలను అడియాస లు చేశాయి. బీసీలకు 42 శా తం రిజర్వేషన్ లు ప్రకటించ డం వల్ల అనేక మంది వివిధ పార్టీల నేతలు కన్న కలలు గా లిలో కలిసిపోయాయి. ఎక్కడ చూసినా ఈ రిజర్వేషన్ ల ప్రక్రి య పైనే చర్చలు జరుగుతు న్నాయి. ఒక సామాజిక వర్గం ఉన్న ప్రాంతాల్లో ఇతర రిజర్వే షన్ లు రావడం వల్ల ప్రజలు అయోమయంలో మునిగి తేలి యాడుతున్నారు. గిరిజనులు ఉన్న ప్రాంతాల్లో గిరిజనేతరు లకు రిజర్వేషన్ లు రావడం, గిరిజనేతరులు ఉన్న ప్రాంతా ల్లో గిరిజనులకు రిజర్వేషన్ లు రావడం వల్ల వివిధ పార్టీల నా యకులు ఆందోళన వ్యక్తం చే స్తున్నారు. ఈ మేరకు రిజర్వే షన్ లను మార్చాలని డిమాం డ్ చేస్తూ జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రాలు సైతం సమర్పిం చారు. 100% గిరిజనులు ఉ న్న ప్రాంతాల్లో సైతం బీసీలకు లేదా ఇతరులకు రిజర్వేషన్ లు రావడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్త పరుస్తున్నారు. పునః పరి శీలించాలని అధికారులను కో రుతున్నారు. ఎట్టకేలకు ఎన్నిక ల కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడం వల్ల ఇక చేసేది ఏమీ లేదని వివిధ పార్టీలు అభ్యర్థు ల కోసం అన్వేషణలు సాగి స్తు న్నాయి. ప్రస్తుతం ప్రకటించిన రిజర్వేషన్ ల ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో పార్టీ అభ్యర్థుల ను రంగంలోకి దించేందుకు సి ద్ధం చేస్తున్నాయి. ఇప్పటికే తా ము పోటీ చేస్తానంటూ అనేక మంది నాయకులు పార్టీలకు దరఖాస్తులు చేసుకుంటున్నా రు. రాజకీయంగా ఎలాంటి అ నుభవం లేని వారు కూడా ఎ న్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధ మవుతున్నారు. ఈ రిజర్వేషన్ల వల్ల అనేకమంది కొత్త నాయ కులు రాజకీయం రుచి చూడ బోతున్నారు. ఎన్నికల షెడ్యూ ల్ కన్నా ముందే తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ ల ప్ర క్రియను పూర్తి చేసింది. కొందరు ఈ రిజర్వేషన్ లపై కోర్టుకు ఎ క్కడం వల్ల అనుమానాలు వ్య క్తం చేస్తూనే ఉన్నారు. షెడ్యూ ల్ ప్రకటించినప్పటికీ ఎక్కడ వాయిదా వేస్తారో అని రాజకీ యనాయకుల్లో ఆందోళన వ్య క్తం అవుతుంది. షెడ్యూల్ వి డుదల చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఒక్కసారిగా రాజ కీయ వాతావరణం వేడెక్కింది. ఎక్కడ చూసినా నేను రంగం లో ఉంటానంటూ ప్రతిఒక్కరూ ఎన్నికల బరిలో నిలుచుకు నేం దుకు పార్టీలకు దరఖాస్తులు చే సుకుంటున్నారు. ఈ సారి మ హిళల సంఖ్య కూడా చట్ట సభ ల్లో పెరగనుంది. అనేక మంది మహిళలు రాజకీయ నేతలు కానున్నారు. గతంలో ఇంటికే పరిమితమైన మహిళలు సై తం రాజకీయాల్లో పాల్గొనాల్సి వస్తుంది. ఈ రిజర్వేషన్

## ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలని కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 ,జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికల నిర్వహణలో భాగంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అందించిన శిక్షణ కార్యక్రమానికి కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, డివిజన ల్ పంచాయతీ అధికారి ఉమర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల అయినందున ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదివి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఒడిశా రాష్ట్రం ఎన్టిపిసి ఉన్నత అధికారులతో సమావేశం

### సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కో ల్ ఎం )అండ్ సీవీఓ బి. వెంకన్న జాదవ్

**మంచిర్యాల ,29,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )**



సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కో ల్ మూవ్మెంట్ )అండ్ సీవీఓ బి. వెంకన్న జాదవ్ ఐఆర్టిఎస్ ఒడిశా రాష్ట్రంలోని ఎన్టిపిసి తాలచర్, కణిహ అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. నరసింహారెడ్డి, సిజిఎం (ఓఅండ్ఎం సత్యరామకృష్ణతో ముఖ్యమైన చర్చలు జరిపారు. నైనీ బొగ్గు గని నుంచి ఎన్టిపిసి కణిహ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా సాధ్యతపై ఈ సమావేశంలో సవివరంగా చర్చ జరిగింది. నైనీ గని కణిహ ప్లాంట్‌కు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉండగా, ఆ ప్లాంట్ (6ఐ500 మ, 3000 మెగా వాట్స్) సంవత్సరానికి 17 మిలియన్ టన్నుల బొగ్గు వినియోగిస్తోంది. నైనీ గని నుంచి వచ్చే జి10/జి11 గ్రేడ్ బొగ్గు ఎన్టిపిసి అవసరాలకు పూర్తిగా అనువుగా ఉండనుందని సమావేశంలో అధికారులు వెల్లడించారు. ప్రాథమికంగా ఎన్టిపిసి నైనీ నుంచి బొగ్గు కొనుగోలు చేయడానికి అంగీకారం తెలిపి, సరఫరా రవాణా వ్యవస్థను సమర్థవంతంగా రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా మరో 800 మెగావాట్ల యూనిట్ పైప్ లైన్ ను విస్తరించే పనులు ప్రారంభమైనందున, రాబోయే కాలంలో బొగ్గు అవసరం మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రస్తుతం తాలచర్‌లోని ఎంసిఎల్ గనుల నుంచి సరఫరా అవుతున్న బొగ్గుతో పాటు, నైనీ గని నుంచి బొగ్గు సరఫరా ప్రారంభమైతే ఎన్టిపిసికి విశేషమైన ప్రయోజనం కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ భేటీ విజయవంతం కావడానికి వెంకన్న జాదవ్ కృషి, సమన్వయంతో కీలకపాత్రను పోషించారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం



**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)**

వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత టోలీ సభ్యులు జనగాం నరేందర్ గారు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ లక్ష్మణచాంద శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో  ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత టోలీ సభ్యులు జనగాం నరేందర్  పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సంఘ చాలకులు నూకల విజయ్ కుమార్, ఖండ కార్యవాహ ఆకారపు చిన్నయ్య,, స్వయం సేవకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## జామిడిలో  బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ నగేష్



**ఇచ్చోడ, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్య లు గోడం నగేష్ సోమవారం ఇచ్చోడ మండలంలోని జామి డి గ్రామంలో ఓ బాధిత కుటుం బాన్ని పరామర్శించారు. జామి డి గ్రామానికీ చెందిన ప్రతాప్ జాదవ్ భార్య ఇటీవల అనారో గ్యంతో మృత్తీ చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎం పీ నగేష్ వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఎం పి తో పాటు నాయకులు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు టె హరే రమేష్, జామిడి మాజీ సర్పంచ్ సుభాష్ పాటిల్ హోర న్, నాయకులు పెందూర్ తుల సీ రామ్, పేందూర్ కేశవ్ తది తరులు ఉన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి మిత్రుల సన్మానం



**ఖానాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి )**

జిల్లా ఉత్తమ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన ఖానాపూర్ కు చెందిన మంత్రరాజం శ్యామ కృష్ణ ప్రసాద్ దంపతులు రమ శ్యామ కృష్ణ ప్రసాద్ లను మిత్ర బృందం సోమవారం కలిసి శాలువతో సత్కరించారు అలాగే ఖానాపూర్ మండల ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శిగా ఎంపిక పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు సత్కారాలు పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలోమిత్రులు  కొండాడి హరి ప్రసాద్రావు మాలేపు రాజ శేఖర్ అవ్వ బుచ్చన్న, కిరణ్ కుమార్, కత్తులపురం గంగనర్సయ్య, ప్రవీణ్, మురళి, గడ్డమీద సురేష్, సింహ్మరాజుల  బ్రాహ్మమ్, బాస శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కవి పత్తి శివప్రసాద్ కు అరుదైన పురస్కారం

**ఖానాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)**



నిర్మల్ జిల్లాకు చెందిన కవి విశ్రాంత ఉపాధ్యాయులు  సీనియర్ పాత్రికేయులు పత్తి శివప్రసాద్ కు అరుదైన పురస్కారం లభించింది శ్రీశ్రీ కళావేదిక సాహితి పట్టాభిషేక ఉత్సవాల సందర్భంగా సాహితీ కిరీటి పురస్కారం ఆదివారం రాత్రి హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియం లో జరిగిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కత్తి ముండ ప్రదీప్ ఆధ్వర్యంలో పురస్కారం అందుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సాహితీ ప్రముఖులు కవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పత్తి శివప్రసాద్ కు సాహితీ కిరీటం ప్రశంస పత్రంతో పాటు అవార్డు పొందడం పట్ల జిల్లా కవులు పాత్రికేయులు శ్రేయోభిలాషులు అభిమానులు పలువురు అభినందించారు

## బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా గాజుల వాయినం కార్యక్రమం



**ఖానాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి )**



మహిళలకు అత్యంత ప్రీతి పాత్రమైన పండగల్లో ముఖ్య పండుగ బతుకమ్మ ఖానాపూర్ పట్టణంలో బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఫ్రెండ్స్ సొసైటీ రాజీవ్ నగర్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు చెందిన మహిళలు ఒకే చోట చేరి భక్తిశ్రద్ధలతో గోరింటాకుతో పాటు గాజుల వైనాన్ని ఘనంగా సోమవారం సాయంత్రం నిర్వహించుకున్నారు మహిళల ముత్తయిదువ తనానికి నిదర్శనంగా గోరింటాకు గాజులు పసుపు కుంకుమలు కాగా ఈ వైనాన్ని మహిళలు పరస్పరంగా జరుపుకోవడం వల్ల కుటుంబాలు అష్టైశ్వర్లతో పాటు శాంతి సౌభాగ్యాలు కలుగుతాయి అన్న సనాతన ధర్మాన్ని పాటిస్తూ కార్యక్రమం నిర్వహించుకొన్నట్లు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పడాల లక్ష్మీనారాయణ జక్క పరిమల్ కోశాధికారి బండపాటి మనోహర స్వామి లు తెలిపారు గాజుల వైనం అనంతరం సొసైటీ కుటుంబ మహిళ సభ్యులంతా బతుకమ్మ ఆట పాటలు ఆడి సంబరాల్ని జరుపుకొని సమిష్టిగా అల్పాహారం చేసి కార్యక్రమాన్ని ముగించుకున్నారు ఇందులో సొసైటీ గౌరవ అధ్యక్షులు బాలాజీ కార్యవర్గ సభ్యులు మహేష్ ఎనగందుల రమణయ్య తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాత పల్లకి ఊరేగింపు

**బోథ్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**



బోథ్ మండలంలోని కౌఠ బి గ్రామంలో సోమవారం నవదుర్గ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత పల్లకి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనిభజన కీర్తనలు పాడుతూ గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు లో పాల్గొన్నారు. అనంతరం వేద పండితుడు సంతోష్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులపై తగు చర్యలు తీసు కుంటాం

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో  సోమవారం జరిగిన పలువు రు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆది లాబాద్ డిఎస్పీ ఎల్. జీవన్ రె డ్డి తెలిపారు. సోమవారం స్థా నిక ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక చౌక్ ప్రాంతంలో ఒక 19 సంవత్సరాల యువకుడు కొంగుల సాయిచరణ్ అనే వ్య క్తి నేతాజీ చౌక్ నుండి వినాయ క చౌక్ వెళ్లే ప్రాంతంలో వాహ నాన్ని నిర్లక్ష్యంగా రాష్ డ్రైవిం గ్, ట్రిపుల్ రైడింగ్ తో వాహనా న్ని నడుపుతూ ఉన్న క్రమంలో ఒక వృద్ధుడు కింద పడిపోయి న సందర్భంలో, అదే దారి వెం టవెళ్తున్న  వన్ టౌన్ పోలీస్ అధికారి హెడ్ కానిస్టేబుల్ రు క్మారెడ్డి తనని ఎందుకు అంత నిర్లక్ష్యంగా వెళ్తున్నామని అడ గగా, నీకెందుకు నన్ను నువ్వు ఎందుకు అడుగుతున్నావ్ అంటూ నిర్లక్ష్యంగా సమాధా నం చెప్పిన సందర్భంలో ఆ సం ఘటనలో పోలీసు వ్యక్తి, ఆ యువకుని పై చేయి చేసుకున్న ఘటన సోషల్ మీడియాలో వ్యాప్తి జరుగుతుంది. ఈ సం ఘటనపై జిల్లా పోలీసు యం త్రాంగం విచారణ చేపట్టిందని, బాధ్యులపై ఖచ్చిత మైన చ ర్యలు తీసుకోబడతాయని తె లిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని, అంద రి పట్ల ఒకే విధమైనటువంటి చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. విచారణ చేపట్టిన అనంతరం పోలీసు సిబ్బంది తప్పు చేసినట్లయితే శాఖా ప రమైన చర్యలు తప్పవని అదే విధంగా నిర్లక్ష్యంగా వాహనం నడిపిన, లైసెన్సు లేనటువం టి యువకుని తప్పు తేలినట్ల యితే అతనిపై చర్యలు తీసు కోబడతాయని తెలిపారు. యువకుని పై ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఆదిలాబాద్ లో జగదాంబ దే వి, దుర్గా మండలిని దర్శించు కున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ పట్టణంలోని సం జయ్ నగర్ కాలనిలో గల జగ దాంబ దేవి దుర్గ మండలిని సందర్శించాలని సంజయ్ నగ ర్ యువత ఆహ్వానం మేరకు సోమవారం బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ దర్శించుకున్నా రు. ఈ సందర్భంగా మండపా నికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి యువకులు ఘన స్వాగతం పలికారు. అనంత రం తన ఆహ్వానం మేరకు దు ర్గా మండలిని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి యువకులు ఘనంగా సన్మానిం చారు. వీరి వెంట తిరుమల్ గౌ డ్, కేదారేశ్వర్ రెడ్డి, అభిరాం రెడ్డి, మొట్టే కిరణ్, కెమ శ్రీకాం త్, రమాకాంత్, రఘు, ప్రకాష్, ప్రేమెందర్, రాంరెడ్డి, శంకర్, రా ము, ప్రతాప్, లింబాజి తదిత రులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్‌లలో గిరిజనులకు అన్యాయం


**గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల కు రిజర్వేషన్ లు ఇవ్వాలి**
**కలెక్టర్ కు వినతి పత్రం అందజే సిన ఆదివాసి గిరిజనులు**



**సిరికొండ, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల రిజ ర్వేషన్ లలో గిరిజనులకు తీర ని అన్యాయం జరిగిందని, దీని ని పునః పరిశీలించాలని ఆది వాసి గిరిజనులు డిమాండ్ చే శారు.గిరిజనులు ఎక్కువగా నివసిం చే ప్రాంతంలో సర్పం చ్, ఎంపిటిసి, జెడ్పీటిసి, ఎంపి పి స్థానాల రిజర్వేషన్ లు గి రిజనుల కే ఇవ్వాలని ఆదివా సి గిరిజన సంఘాల నాయకు లు కోరారు. సోమవారం సిరి కొండ మండల నాయకులు కొం దరు ఆదిలాబా ద్ లో జిల్లా క లెక్టర్ రాజర్షి షా కు కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం సిరికొండ మండలం లో అనేక ఎంపిటిసి స్థానాలు గిరిజనులు అధికంగా ఉన్న ప్రాంతంలో సర్పంచ్ ఎంపిటి సి, జెడ్పీటిసి, ఎంపిపి స్థానాల ను బిసిలకు కేటాయించారని, బిసి, ఇతర గిరిజనేతరులు ఉ న్న ప్రాంతాలను గిరిజనులకు  రిజర్వ్ చేశారని, వాటిపై పునః విచారణ జరిపి గిరిజనులు ఉ న్నచోట ఆ స్థానాలు గిరిజను లకు, గిరిజనేతరులు ఉన్న ప్రాంతంలో గిరిజనులకు కేటా యించారు. దీనిపై పూర్తిగా వి చారణ జరిపి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు.

## ఖండాంతరాల్లో  మన బతుకమ్మ





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 29 ,( ప్రజాజ్యోతి ).**

తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ మన రాష్ట్ర నలుమూలల సంబురంగా జరుపుకుంటారు .రంగు రంగుల పూలతో బతుకమ్మను సిద్దం చేసి పల్లె పాటలతో ఆటలు ఆడుతారు.ప్రతి పాటలో పల్లె వాసుల సంప్రదాయాలు, తరతరాల ఆచారం ,నమ్మకం ఉట్టి పడుతుంది.విదేశాల్లో నివసించే మన తెలుగు వారు ఈ బతుకమ్మ ఉత్సవాన్ని ఉత్సహంగా జరుపుకుంటారు. అమెరికా, లండన్,న్యూజీలాండ్, ఆస్ట్రేలియ తో ఆయా దేశాల్లో బతుకమ్మ ను పూలతో అలంకరించి మన పాటలతో  ఆటలాడుతారు.

## శివాజీ నగర్ దుర్గామాత మండపంలో సామూహిక కుంకుమార్చన మహా అన్నదానం



**ఖానాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి )**

శరన్నవరాత్రుల్లో భాగంగా  ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ వీధిలో గల దుర్గామాత మండపంలో సోమవారం సామూహిక కుంకుమార్చన మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వందలాది మహిలలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగా వేద పండితులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో నవరాత్రుల్లో అమ్మవారి అవతారాలతో పాటు మహిమాన్విత విషయాలను తెలుపుతూ సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహిస్తూన్నా పూజాఫలం వల్ల అష్ట ఐశ్వర్యాలతో ముత్తైదువులుగా వెలుగొందితు కుటుంబాల్లో శాంతి సౌభాగ్యాలు కలుగుతాయని వివరించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం అన్నదాత ద్యావతి జయలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ యువజన సంఘ సభ్యులతో పాటు దుర్గ నవరాత్రుల కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో విజయవంతం అయింది

## ఎలక్షన్ సిబ్బందికి శిక్షణ

**ఖానాపూర్ సెప్టెంబర్ 29( ప్రజా జ్యోతి )**




రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి సోమవారం ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో అధికారులు శిక్షణతరగతులు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలా వ్యవహరించాలనే విషయములో పెంబి ,ఖానాపూర్ లకు సంబంధించిన పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం సిబ్బంది అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏం.పి.డి.ఓ లు రమాకాంత్,రమేష్, ఏం.పి.ఓ.లు చిక్యాల రత్నాకర్ రావు,అనిల్, శిక్షణ సిబ్బంది నడిమెట్ల లక్ష్మణ్,షేక్ ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి






**గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలె క్టర్ లను ఆదేశించిన రాష్ట్ర అ ధికారులు**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)

స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడు దలైన నేపథ్యంలో ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అధికారులు జిల్లాల కలె క్టర్ లను ఆదేశించారు. ఎన్నిక ల నిర్వహణపై జిల్లా స్థాయి స మావేశం రాష్ట్ర ఎన్నికల కమీ షన్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీ స్ , ప్రిన్సిపల్ సెక్రటరీ, పిఆర్ ఆర్ డి లతో కలిసి గూగుల్ మీ ట్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన సమావే శంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలా దే వి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా స్థా యి ఎన్నికల అధికారులు తో కలసి కలెక్టరేట్ వీడియో కాన్ఫ రెన్స్ హాలు నుండి పాల్గొన్నా రు. ఎంపీటీసీ, జడ్పీటిసి, గ్రా మపంచాయతీ సర్పంచ్ ఎన్ని కల నిర్వహణకు పకడ్బందీ ఏ ర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కం డక్ట్ (ఎన్నికల నియమావళి) అమలు చేయాలని,జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల క మిషన్, ప్రభుత్వ ఆదేశాలు ని బంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబం ధిత అధికారులను జిల్లా కలెక్ట ర్ ఆదేశించారు. జిల్లాలో ఎంపీ టీసీ, జడ్పిటిసి, స్థానాలకు ఎ న్నికల నిర్వహణ నిమిత్తం ఆ ర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు ల ను నియమించి ఇప్పటికే శిక్షణ పూర్తి చేయడం జరిగిందనీ ఆ న్నారు.గ్రామపంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ ఎన్ని కలు జిల్లాలో మూడు దఫాలు గా నిర్వహించనున్నట్లు ఆర్వో లు, అసిస్టెంట్ ఆర్వోలు నియ మించి, పోలింగ్ కేంద్రాలు ద్వా రా ఎన్నికలు నిర్వహించడం కో సం సిద్ధంగా ఉన్నామని, ఎన్ని కల నియమావళి అనుసరించి జిల్లా స్థాయి అధికారులు అం దరిని నోడల్ అధికారులుగా ని యమించి ఆదేశాలు జారీ చే యడం జరిగిందని, మోడల్ కో డ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియ మావళి పక్కగా అమలు చేయ డం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు ఎన్నికల కమి షనర్ రాణి కుముదిని సోమ వారం హైదరాబాద్ నుండి సం బంధిత ఎన్నికల అధికారుల తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్ట ర్లు, రాజస్వ మండల అధికారు లు, పోలీస్ అధికారులు, ఎన్ని కల అధికారులతో స్థానిక సం స్థల ఎన్నికల నిర్వహణపై స మీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిష నర్ మాట్లాడుతూ స్థానిక సం స్థల ఎన్నికల ప్రకటన వచ్చినం దున నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, బందోబస్తు, అధికా రులు, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రక్షణ ఏర్పాట్లు ఇతర ఎన్నికల అంశాలకు సంబం ధించి అధికారులు ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చి తంగా పాటించాలని తెలిపా రు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రచార అంశాలను వెంటనే తొ లగించాలని, మీడియాలో వ చ్చే ప్రకటనలు, సోషల్ మీడి యాలో ప్రచారంపై ప్రత్యేక దృ ష్టి సారించాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎ న్నికలు ప్రతి జిల్లాలో రెండు వి డతలలో నిర్వహించడం జరు గుతుందని, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఎంపిక చే యబడిన జిల్లాలలో మూడు విడతలుగా, మిగతా జిల్లాల లో రెండు విడతలుగా నిర్వ హించడం జరుగుతుందని తెలి పారు. ఎన్నికల నోటీసు జారీ, ఓటర్ల జాబితా ప్రదర్శన, నామి నేషన్ల దాఖలు, పరిశీలన, చె ల్లుబాటయ్యే నామినేటెడ్ అ భ్యర్థుల జాబితా, అప్పీలు, అప్పీళ్ల పరిష్కరణ, అభ్యర్థి త్వం ఉపసంహరణ, పోటీ చే యు అభ్యర్థుల జాబితా ప్రచు రణ, పోలింగ్ నిర్వహణ, రీపో ల్ ఉన్నట్లయితే సంబంధిత ఏ ర్పాట్లు, ఓట్ల లెక్కింపు, ప్రకట న ప్రతి అంశాన్ని ఎన్నికల సం ఘం నిబంధనలకు లోబడి ని ర్వహించాలని, ఎలాంటి పొర పాట్లకు తావు లేకుండా ఎన్ని కల నిర్వహణ సజావుగా చేప ట్టాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జెడ్పీ సీఈవో రవీంద ర్, డిపిఓ రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు ఉ న్నారు.

# మొండి బకాయి వసూల్లపై సీసీలు, వివోఏలు దృష్టి సారించాలి





**ప్రతి నెల రావలసిన డీసీబీ ప్ర కారం అన్ని రకాల మొండి బ కాయిలు వసూలు చేయాలి**
**డిఆర్ డిఎ డిపిఎం శేషేరావు**
**వెంకట సాయి ప్రసాద్ స్త్రీనిధి ఆర్ యం పూర్ణచందర్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29,( ప్రజా జ్యోతి)

గ్రామీణ ప్రాంతాలలోని పేద నిరుపేద మహిళ సంఘాల లో ని సభ్యులకు ఇచ్చిన రుణాల వసూలు, బ్యాంక్ స్త్రీ నిధి ఎస్ వి ఈ పి జనరల్ సిఐఎఫ్ ఈ గ్రేట్ సిఐఎఫ్ మొండి బకాయి ల వసూల్లపై దృష్టి సారించా లని డిఆర్డిఏ డిపిఎం , శేషేరా వు, వెంకట సాయి ప్రసాద్, స్త్రీ నిధి ఆర్ ఎం పూర్ణచందర్ సీసీ లను కోరారు. ఆదిలాబాద్ జి ల్లా ఇంద్రవెల్లి మండల్ ఇంద్రా యి మండలం మహిళా సమా ఖ్య సమావేశానికి అధ్యక్షత వ హించిన మండల సమాఖ్య అ ధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధి కారి, దుర్వ కళాబాయి, లలి త, రావత్ మనిషా, అధ్యక్షత న సోమవారం మండల సమా ఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం శేష రావు మాట్లాడుతూ సెర్ప్ సం స్థ నుంచి అందించిన ప్రతి ఒ క్క రుణాలను సక్రమంగా చె ల్లించే సంఘాలకు గ్రామ సం ఘాలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.మొండి బకాయిలు చెల్లించని సంఘా లకు తిరిగి వారికి ఎటువంటి రుణాలు ఇవ్వడం జరగదని అన్నారు. నాన్ ఫామ్ డిపిఎం వెంకట సాయి ప్రసాద్ మాట్లా డుతూ గ్రామ సంఘాలకు ఇ చ్చిన ఎస్వీఈపి జనరల్ ఈ గ్రేట్ ఇతర రుణాలను సక్రమం గా చెల్లించే విధంగా గ్రామ సం ఘాల అధ్యక్షులు చోరవ చూ పాలని, క్లస్టర్, సీసీ లా వివో ఏ ల సహకారంతో రావలసిన మొండి బకాయిలన్నీ వసూల్ అయ్యేవిధంగా చూడాలని కో రారు. గ్రామ సంఘాల వారీగా రావలసిన డిమాండ్ కలెక్షన్ బ్యాలెన్స్ ని గ్రామ సంఘాల అధ్యక్షులు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘ పరిధిలో ఉన్న మొండి బకాయిలను సీసీలు దృష్టి సారించి ప్రతి నెల రావలసిన డీసీబీ ప్రకారమే పాత బకాయిలన్నీ కట్టి రెగ్యులర్ చేయాలని అన్నారు. స్త్రీనిధి ఆర్ ఎం పూర్ణచందర్ మాట్లాడుతూ. స్త్రీనిధి నుంచి తీసుకున్న రుణాలను చాలా గ్రామ సంఘాలలో ఎంపీ విపరీతంగా పెరిగిందని. ఇప్పటికే స్త్రీనిధి రికవరీలో జిల్లా చాలా వెనుకబడి ఉందని. అందులో



ఇంద్రవెల్లి మండలంలో కూడా చాలామంది బకాయిలు పేరుకుపోయాయి అని అన్నారు. 75% రుణాల రికవరీ లేకపోతే ఆ గ్రామ సంఘ పరిధిలో ఉన్న స్వయం సంఘాలకు స్త్రీ నీది అప్పులు తీసుకోవడానికి ఆ గ్రామ సంఘానికి అర్హత ఉండదని అన్నారు. ప్రతి నెల తీసుకుంటున్న ఎటువంటి అప్పైన ప్రతినెలా కట్టుకునే సంఘాలకు సభ్యులకు మాత్రమే తిరిగి అప్పులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తీసుకొని సక్రమంగా కట్టని సభ్యులకు రాబోయే రోజులు భవిష్యత్తు ఉండదని అన్నారు. అనంతరం గ్రామ సంఘాల వారిగా డీపీఎంలు గ్రామ సంఘాల సీసీ క్లస్టర్ వారీగా టాస్ ఎస్ వి ఈ పి స్త్రీ నిధి బ్యాంక్ లింకేష్ టార్గెట్ అచీవ్మెంట్ జనరల్ ఈ గ్రేడ్ సిఐఎఫ్ రిక్వైరీ నాన్ ఫామ్ ఫామ్ ఆక్టివిటీస్ న్యూ ఎంటర్ ప్రైజ్ ఎగ్జిటింగ్ ఎంటర్ప్రైజ్ ఇంద్రమ్మ ఇల్లు వెదురు చెట్లు పంపిణీ పవర్ ప్లాంట్స్ లోన్ బీమా ప్రమాద బీమా పి ఎం జె జె బి వై పి ఎం ఎస్ బి వై పాత సిఐ రిక్వైరీపై గ్రామ సంఘాల వారిగా సీసీ వారిగా అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం సీసీ వారిగా ఫిజికల్ ఫైనాన్షియల్ గా రికవరీ పై సీసీలకు టార్గెట్ ఇవ్వడం జరిగింది. అనంతరం సీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అన్ని సెల్ఫ్ అమలు చేస్తున్న పథకాలపై సీసీ వారిగా రివ్యూ చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల ఎమ్మెస్ ఏపిఎం కే మంజుల ఎస్ వి ఈ పి ఏపీఎం మాధవ్ సీసీలు , శ్రీరామ్ విట్టల రావు యాదవ్ జ్యోతి రామ్ మోతిరామ్ లతా భిమవ్వ బాలాజీ పరశురాం. మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యు లు అకౌంటెంట్ మల్లేష్ వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు కార్యకర్తల సమయాత్తం కావాలి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**ఎం ఎల్ ఏ వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**

ఖానాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)



త్వరలో జరగనున్న స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రత్యక్ష ఎన్నికలకు కార్యకర్తలు ఆశవాహులు సమయాత్తం కావాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు పదేళ్లలో జరగని అభివృద్ధి 20నెలల్లో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను గ్రామాల్లో గడప గడపన తీసుకెళ్లి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు గ్రూపులకు తావివ్వకుండా ఆయా గ్రామాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఒకరిద్దరూ పైగా ఆశవాహులుంటే సమిష్టిగా అదే గ్రామాల్లో ఒకచోట కూర్చొని ఒకే వ్యక్తి అభ్యర్థిత్వం కలిగేలా ఒప్పందాలు కుదుర్చుకొని గెలిచే గుర్రాలనే రంగంలో ఉంచాలన్నారు ఒక పదవికి పటిష్టమైన వ్యక్తి పార్టీ పరంగా ఒకరు ఉంటే రానున్న మరో ప్రజా ప్రతినిధుల పదవులతో పాటు నామినేట్ పదవులను సైతం ఇవ్వడం జరుగుతుందని దీనికి తొందరపాటు వహించకుండా సమన్వయంతో మెలిగి పార్టీ గెలుపు కోసం ఏకతాటిపై నడవాలని సూచించారు స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ వార్డు సభ్యుల గెలుపు కోసం కృషిచేసిన ప్రతి కార్యకర్త పనితీరును అధిష్టానం గ్రహిస్తుందని అన్నారు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అప్పటి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క జూపల్లి కృష్ణారావు ఇతర మంత్రుల సహకారంతో ఖానాపూర్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు ఇప్పటికే రేషన్ కార్డులతో సహా ఇందిరమ్మ ఇండ్లు రైతు బంధు ఆరోగ్యశ్రీ సిఎంఆర్ఎఫ్ చెక్కులు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ లతో ఇతర సిసి రోడ్లు డ్రైనేజీలు తాగునీటి పథకం స్థానికంగా మౌలిక వసతులఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన చిట్టాను వివరిస్తూ ప్రజల్ని ఆకర్షించుకుని విజయ బాటలో నడవాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కోరారు

## గంజాయి వ్యాపారం వల్ల కఠిన చర్యలు జిల్లా కోర్టు ద్వారా తీర్పు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)

గంజాయి తో వ్యాపారం చేసే వారిపై చట్ట పరంగా కఠినంగా వ్యవహరించడం జరుగుతుం దని కోర్టు తీర్పు మరోసారి రు జువు చేసింది. ఆదిలాబాద్ జి ల్లా మొదటి అదనపు జిల్లా జ డ్జి. డాక్టర్ పి. శివరామ్ ప్రసాద్ తీర్పు వెలువరించారు. గంజా యి అమ్ముతున్నా, కొనుగోలు చేసే కేసులో ఏ1 %డ%ఏ2 నింది తులను మూడు సంవత్సరాల కఠిన కరగారా శిక్షతో పాటు, ఒ క్కొక్కరికి రూ 10,000 జరిమా నా విధించారు.

**కేసు సంక్షిప్త వివరాలు**

20-12-2021 మధ్యాహ్నం 1:45 గంటల సమయంలో ఉ ట్నూర్ ఆర్టీసీ బస్ స్టాండ్‌లో పె ట్రోలింగ్ డ్యూటీలో ఉన్న సి.ఐ. పి. సుబ్బారావు ఇద్దరు ముద్దా యిలను ఎ1: గుట్టే బాబు ఆ దిలాబాద్ జిల్లా ఇచోడ మండ లంలోని గాంధీనగర్ గ్రామ ని వాసి. ఏ2: నడిగొట్టు అరుణ్ కుమార్ గోదావరి ఖని, పెద్దప ల్లి జిల్లా పోలీసులు వారిని ఆ పి విచారించగా వారు పారిపో వడానికి ప్రయత్నించారు. వెం టనే పట్టుకుని, నల్ల పాలిథిన్ కవర్ ఉన్న సంచి ఏ1: గుట్టేబా బు తన పొలం నుండి 1100 గ్రాముల గంజాయి ఏ2 నడిగొ ట్టు అరుణ్ కుమార్ అమ్ము తుండగా పోలీస్ లు పట్టుకొని కేసు నమోదు చేశారు. అప్పు డు ఉన్న సి ఐ. పి. సుబ్బారా వు పరిశోధన జరిపి చార్జ్ షీట్ దాఖలు చేయగా, లైజన్ ఆఫీ సర్ జి. పండరి, కోర్టు డ్యూటీ పోలీస్ ఆదికారి.సిహెచ్. నరేం దర్ లు.(10) మంది సాక్షులను కోర్టు లో హాజరుపరచగా పబ్లిక్ ప్రాసుకుటర్ సంజయ్ కుమార్ వైరాగారే నేరాన్ని రుజువు చే యించగా డాక్టర్. పి. శివరామ్ ప్రసాద్ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి.న్యాయమూర్తి తీ ర్పును వెలువరిస్తూ ముద్దాయి కి .ఏ1 %డ% ఏ2 లకు మూడు సం వత్సరం/కఠిన సాధారణ జైలు శిక్ష, ఒక్కొ కరికి 10.000 రూ పాయల మొత్తం 20.000/- జ రిమానా విధించారు. అని కోర్టు లైజన్ అధికారి జి. పండరి తెలి పారు. నిందితుడికి శిక్ష పడడం లో పోలీసు యంత్రాంగం సాక్షు లను ప్రవేశ పెట్టడంలో, కేసు వి చారణ చేయడంలో, కృషి చేసి న పోలీస్ సిబ్బందిని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐ.పి. ఎ స్. ప్రత్యేకంగా అభినందించా రు.

## పివో ఎపిఒ విధులపై ఉపాధ్యాయులకు శిక్షణ



లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)

మండలంలోని ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల గురించి సోమవారం రోజున పివో, ఎపిఒ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించాల్సిన పనులకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో రాథోడ్ రాధా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలన్నీ మనవైపు చేస్తున్నాయి

**మహాకాళి ఆలయంలో హారతి పూజలో ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)



వేల సంవత్సరాల పురాతన మైన సనాతన హైందవ ధర్మం గొప్పదనాన్ని తెలుసుకునేలా ప్రపంచ దేశాలన్నీ మన వైపే చూస్తున్నాయని, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. శరన్నవరాత్రి సందర్భం గా తొమ్మిది రోజులపాటు అ మ్మవారికి చేసే ప్రత్యేక పూజల ల్లో మనతోపాటు అందరూ బా గుండాలని అమ్మవారిని కోరు కుంటున్నామన్నారు. శర న్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా బేల మండల కేంద్రంలోని మహాకా ళి ఆలయంలో సోమవారం ని ర్వహించిన మహా హారతి పూ జ కార్యక్రమంలో ఎమ్మెల్యే పా ల్గొన్నారు. వేలాది గా తరలి వ చ్చిన భక్తులతో కలిసి అమ్మ వారికి ఎమ్మెల్యే మహా హారతి ని ఇచ్చారు. అనంతరం ఎమ్మె ల్యే మాట్లాడుతూ ఈ మహాకా ళి అమ్మవారి ఆలయ అభివృ ద్ధి కోసం ఇటీవలే రూపాయలు 20 లక్షలు మంజూరయ్యాయ ని తెలిపారు. అమ్మవారి కరు ణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. హిందువులకు రోజు పండగ నేనని, ప్రతిరోజు పూజా కార్యక్రమాలతో మన తో పాటు అందరూ బాగుండా లని కోరుకుంటామని అన్నా రు. ఈ కార్యక్రమంలో పలువు రు బీజేపీ నాయకులు ఇంద్రజి త్, కృష్ణ, రాము, పోత రాజు, నవీన్, మురళీధర్, టాక్రే, గణే ష్, నవీన్, సందీప్, హరీష్ భ క్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు.

# జడ్పీటీసి స్వతంత్ర అభ్యర్థిగా దుర్గం ప్రవీణ్

**ఏ పార్టీ లో లేకున్నా ప్రజల కోసం పోరాటం**
**పోడు భూముల కోసం నిరాధిక్షలు**
**ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ముందుండే స్వభావం**

కౌటాల సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)



సమాజంలో మార్పు కోసం కేవలం అధికారంలో ఉండడం మాత్రమే కాదు, సమస్యలను అర్థం చేసుకొని, వాటి పరిష్కారం కోసం తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి పోరాడే నాయకులు అవసరం. అలాంటి నాయకత్వం గల వ్యక్తే దుర్గం ప్రవీణ్. సిర్పూర్(టీ) మండల ప్రజలకు తెలిసిన పేరు తెలిసిన గొంతు. ఆయన చేసే పోరాటాలే ఆయనకు బలం, ప్రజల సమస్యలే ఆయనకు ఆయుధం.

**ప్రజా సమస్యలకోసం నిరంతర యోధుడు**

సిర్పూర్(టీ) మండలంలో ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం, మరోవైపు పేదల కష్టాలు పెరిగిపోతున్నాయి. పోడు భూముల పట్టాల కోసం గిరిజనులు, దళితులు పోరాడుతూనే ఉన్నారు. వారి భూములు వారికే చెందాలన్న హక్కు కోసం ఎన్నోసార్లు నినాదాలు వినిపించాయి. ఈ సమస్యపై దుర్గం ప్రవీణ్ నిరాహార దీక్షలు చేసి, ఆందోళనలు నిర్వహించి, మండలంలో గిరిజన రైతుల పక్షాన బలమైన కంఠం అయ్యాడు. తాగునీటి సమస్యలు గ్రామాల్లో పెనుభారం అయ్యాయి. వేసవికాలంలో చిన్నపిల్లలతో పాటు మహిళలు కూడా వాగులు, బోర్ల తిరగాల్సిన పరిస్థితి చూసి ప్రవీణ్ ఎన్నోసార్లు అధికారులను నిలదీశాడు. విద్యా, వైద్య హక్కుల కోసం ఆయన నడిపిన పోరాటాలు ప్రస్తావనీయమైనవి. విద్యార్థులు స్కూళ్లు లేక ఇబ్బంది పడితే వెంటనే మీడియా ముందు తీసుకెళ్ళి, ప్రభుత్వాన్ని కదిలించారు.మండలంలో రహదారుల లేమి, ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది లేకపోవడం, ఉపాధి హామీ పనుల్లో అవినీతి%% ఏ సమస్యైనా దుర్గం ప్రవీణ్ వెంటనే స్పందించి ప్రజల కోసం నిలబడ్డాడు.

**చదువుకున్న వ్యక్తి... ప్రజలతో కలిసిపోయిన వ్యక్తిత్వం**

దుర్గం ప్రవీణ్ కేవలం గళమెత్తే నాయకుడు మాత్రమే కాదు, చదువుకున్న నాయకుడు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను లోతుగా అర్థం చేసుకొని, వాటికి పరిష్కార మార్గాలు సూచించే స్థాయిలో అవగాహన ఉన్న వ్యక్తి. ఆయన దగ్గరకు వచ్చే ప్రజల సమస్యల్ని వినడమే కాదు, వాటిని తన సమస్యలుగా భావించి పోరాడటం ఆయన ప్రత్యేకత. ప్రజల బాధే తన బాధ, ప్రజల సంతోషమే తన విజయమని ఆయన విశ్వసిస్తారు.

**ప్రశ్నించే గొంతు.. భయపడని మనసు**

రాజకీయ నేతల వాగ్దానాలు విన్న ప్రజలకు నమ్మకం తగ్గిపోయిన ఈ రోజుల్లో, ప్రశ్నించే గొంతుగా నిలబడ్డాడు దుర్గం ప్రవీణ్. అధికారంలో ఉన్నా లేకపోయినా, ఆయన ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడ్డాడు. అవినీతి, నిర్లక్ష్యం, అన్యాయం ఎక్కడ కనిపించినా అక్కడే ప్రశ్నించాడు. అందుకే ఆయనకు "ప్రశ్నించే గొంతు" అనే బిరుదు సాధారణంగా రాలేదు అది ఆయన కష్టాల, పోరాటాల ప్రతిఫలం.

**స్వతంత్ర అభ్యర్థిత్వం ప్రజల ఆత్మవిశ్వాసానికి ప్రతీక**

ఈసారి సిర్పూర్(టీ) మండలం నుంచి జెడ్పిటిసి స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతున్న దుర్గం ప్రవీణ్, తన పోరాట చరిత్రను ఆయుధంగా చేసుకున్నాడు. పార్టీ జెండా లేకపోయినా, ఆయనకు ప్రజలే జెండా. పార్టీ బలం లేకపోయినా, ఆయనకు ప్రజలే బలం. ఆయన అభ్యర్థిత్వం ఒక వ్యక్తి కోసం కాదు, ప్రజల కోసం, సమస్యల పరిష్కారం కోసం. అందరూ అతనిని ఆశీర్వదించాలని కోరుతున్నాడు.

## బెండరా, కొమ్ముగూడె గ్రామ సంఘటనలపై అధికారులు వెంటనే స్పందించాలి



వాంకిడి,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి )

వాంకిడి మండలంలోని బెండర గ్రామంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ పై జరిగిన కుల వివక్షత పై , అదేవిధంగా ఆసిఫాబాద్ మండలంలోని కొమ్ముగూడ గ్రామంలో జరిగిన కుల బహిష్కరణ పై అధికారులు వెంటనే స్పందించి బాధితులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం రోజు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏవో గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రేగుంట కేశవరావు భారతీయ బోదమసభ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ , బంజారా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గోపాల్ నాయక్ల మాట్లాడుతూ ఈ సంఘటనలు జరిగి దాదాపు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ గ్రామంలో సాధారణ వాతావరణం నెలకొనలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వివక్షతకు గురైన గ్రామాలలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టానికి సంబంధించిన సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించాలని అదేవిధంగా సహపంక్తి భోజనాలను ప్రభుత్వం తరఫునుంచి నిర్వహించాలని వారు కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చిన వేళ ఇలాంటి గుణగ వివక్షత పై అధికారులు చర్యలు తీసుకోకుంటే గొడవలు జరిగే పరిస్థితి నెలకొందని వారన్నారు. గ్రామాలలో అధికారులు వెళ్లి ఈ వివక్షత పట్ల గురైన వారికి ధైర్యం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదేవిధంగా వివక్షతకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఆర్బిఐ మాజీ అధ్యక్షులు శ్యామ్ రావు డోందుజి దుర్గే, వాంకిడి మండల అంబేత్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే , కోశాధికారి నాగ సేన్ ఉప్రే తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ, సోషల్ వెల్ఫేర్ డి డి సజీవన్‌ను సన్మానించిన వాంకిడి నాయకులు

వాంకిడి,సెప్టెంబర్ 29( ప్రజా జ్యోతి )



సెప్టెంబర్ మంగళవారం రోజు న తేదీ 30న పదవి విరమణ పొందనున్న జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సజీవన్ గారిని సోమవారం వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహా సభ అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సజీవన్ గారు ఎంతో ఓపికగా సౌమ్యంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వారిని, ప్రతి సంవత్సరం జిల్లా కేంద్రంలో నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించే వారిని ఏ చిన్న అవసరమైన వెంటనే స్పందించి పరిష్కరించడానికి చొరవ తీసుకుని వారిని,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. వాంకిడి మండల కేంద్రంలో నిర్మిస్తున్న బౌద్ధ విహార్ నిర్మాణ పనులకు ప్రభుత్వ నిధుల మంజూరి కొరకు అవసరం ఉన్న ధృవ పత్రాలను ఇవ్వడానికి చాలా శ్రద్ధ తీసుకున్నారని నాయకులు విజయ్ ఉప్రే ,దుర్గం శ్యామ్ రావు, నాగశేన్ ఉప్రే . ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.జ

## ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





కొమురం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా పని చేస్తున్న సజీవన్ పదవీ విరమణ పొందిన సందర్భంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్, అధికారులతో కలిసి హాజరై సజీవన్ దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేసి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగి పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని, పదవి విరమణ పొందిన తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ 2లో ప్రతిభ చాటిన బొడ్డు తిరుపతి..

మందమర్రి , సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):



మందమర్రి గ్రూప్ 2లో ఫలితాలలో ప్రతిభ చాటి ఉద్యోగం సాధించారు పట్టణానికి చెందిన యువకుడు బొడ్డు తిరుపతి. పట్టణంలోని ప్రాణహిత కాలనీలో నివాసం ఉంటున్న బొడ్డు భూమయ్యా పోషక్క దంపతుల కుమారుడు తిరుపతి ఇటీవల వెలువడిన గ్రూప్ 2 టీ.జీ.పీ.ఎస్సీ ఫలితాలలో 77వ ర్యాంకు సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారు. 2016లో సింగరేణి నిర్వహించిన జే.ఎం.ఈ.టి పరీక్షలో ఉద్యోగం సాధించి మొదటి సారి మైనింగ్ సర్దార్ గా కొద్దికాలం పాటు గనిలో విధులు నిర్వహించారు. గ్రూప్స్ పరీక్షలు రాసి క్యాతన్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నారు తిరుపతి. ఇటీవల వెలువడిన గ్రూప్ 2 ఫలితాలలో 77వ ర్యాంకు సాధించి అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గా సెక్రటేరియట్ లో విధులు నిర్వహించబోతున్నారు తిరుపతి. ప్రతిభ చాటుకున్న తిరుపతిని అభినందిస్తూ పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు..

## దుర్గా, శారద దేవి మండ పాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్

**ఆకతాయిల వేధింపులకై డయ ల్ 100 లేదా షీటీం బృందాల ను సంప్రదించాలి**
**శ్రీనగర్ కాలనీ బతుకమ్మ సం బురాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్**



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ పట్టణంలోని దు ర్గా, శారదా నవరాత్రి ఉత్సవా లను ఘనంగా భక్తిశ్రద్ధలతో ఉ త్సాహంగా నిర్వహించు కోవా లని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ తెలిపారు. పట్టణం లోని మహిళల ఆహ్వానం మే రకు పలు మండపాలను సంద ర్శించారు. ఈ సందర్భంగా జి ల్లా ఎస్పీ మాట్లాడుతూ మహి ళల రక్షణకై షీ టీం బృందాలు అందుబాటులో ఉంటాయని ఎలాంటి అత్యవసర పరిస్థితు ల్లోనైనా, ఆకతాయిల వేధింపు ల కైనా, డైల్ 100 ద్వారా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్ర దించవచ్చని షీ టీం బృందాలు పోలీసు బృందాలు 24 గంట లు అందుబాటులో ఉంటాయ ని తెలిపారు. నవరాత్రి ఉత్స వాలను ప్రశాంత వాతావర ణంలో సరైన సమయంలో పూ ర్తి చేయాలని సూచించారు. బతుకమ్మ సంబరాలలో పా ల్గొని తెలంగాణలో సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా బతుకమ్మ సంబ రాలను ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా నిర్వహిం చుకోవ డం జరుగుతుందని తె లిపా రు. పట్టణంలోని ప్రధానంగా గంగపుత్ర సంఘం మండపం, మున్నూరు కాపు సంఘం మం డపం, చౌడేశ్వరి మాత ఆ ల య మండపం, మహాలక్ష్మి ఆ లయ మండపం, టైలర్స్ కాల నీ దుర్గ మాత మండపం, శ్రీనగ ర్ కాలనీ బతుకమ్మ సంబరాల లో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు.ఈ సందర్భంలో మండప కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని సాదరం గా ఆహ్వానించి శాలువాతో స త్కరించి కృతజ్ఞతలు తెలియ జేశారు. పాల్గొన్న ప్రతి మండ పం వద్ద జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దుర్గామాత, శారదా దేవి విగ్ర హాలకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ ఒకటో ప ట్టణ సీఐ బి సునీల్ కుమార్, ఎస్ఐ పీర్ సింగ్, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారి - సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ఆరోగ్య శిబిరం

**అదనపు వైద్యాధికారి కుడి మేత మనోహర్**

ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)

స్వస్థ్ నారి – సశక్త్ పరివార్ అ భియాన్ లో భాగంగా ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిం దని అదనపు వైద్యాధికారి కు డిమేత మనోహర్ తెలిపారు. సోమవారం జిల్లాలోని హస్నా పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మహిళల సంక్షేమంలో భా గంగా ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా అదనపు వైద్యాధికారి మా ట్లాడుతూ మహిళల సంక్షేమం లో భాగంగా ప్రభుత్వం ఆధ్వ ర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో రిమ్స్ నుండి వచ్చిన చర్మవ్యాధి ని పుణులు, దంత వైద్య నిపుణు లు, గర్భిణీ స్త్రీలు– స్త్రీ సంబం ధిత వ్యాధి నిపుణులతో మ హిళలకు వైద్య పరీక్షలు నిర్వ హించడం జరిగిందని తెలిపా రు. 32 మంది దంత సమస్య, 38 మంది చర్మ సమస్య, 28 మంది గర్భిణులు – స్త్రీ సంబం ధిత సమస్యల మహిళలు వై ద్య సేవలు పొందారని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి, సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2025: తేదీలు పొడిగింపు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)

బతుకమ్మ యంగ్ ఫిలిం మేక ర్స్ చాలెంజ్ తేదీలు పొడిగిం చారు. రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ 30, చివరగా, ఫిలిం సబ్మిషన్ చివరి తేదీ అక్టోబర్ 5,అలాగే, 2025 అక్టోబర్ 9న తెలంగాణ ప్రభుత్వ, సినీ,రాజకీయ ప్రము ఖుల సమక్షంలో శిల్పకళా వేది కలో బహుమతులకార్యక్రమం నిర్వహించబడుతుందని కలెక్ట ర్ రాజర్షి షా తెలిపారు.

**రిజిస్ట్రేషన్ లింక్:**
https://forms.gle/iQC1XaME8GT7afqHA
సబ్మిషన్ లింక్: https://filmfreeway.com/BYFC25
మరిన్ని వివరాలకు: 8125834009 కి వాట్సాప్ చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి ఒక ప్రకటనలో తెలిపారు.

## రాంనగర్ శ్రీ దుర్గా దేవి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**ఘనగా శరన్నవరాత్రి మహోత్సవాలు**

మంచిర్యాల ,29,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)




మంచిర్యాల పట్టణం నడిబొడ్డున రాంనగర్ లో ఉన్న శ్రీ దుర్గా దేవి ఆలయానికి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . జై మాతాజీ ,జై మాతాజీ అంటూ ఆలయంలో ఉన్న అదుర్గామాట చుట్టు భక్తి పూర్వకంగా పలు రౌండ్ల ప్రదక్షిణాలు చేశారు . అమ్మావారికి మొకుకున్నారు . అదేవిధంగా ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా దేవి కి శరన్నవరాత్రి మహోత్సవాలు కాబటి కుటుంభ సమేతంగా భక్తి, శ్రద్ధలతో శ్రీ దుర్గా దేవిని దర్శించుకుని కానుకలు, చీరెలు ,గాజులు, నిమ్మకాయలతో దండలను సమర్పిచ్ను్కుని కోరికలను అమ్మ వారికి చెప్పుకుంటూ తీర్చమని కోరుకుంటున్నారు . శ్రీ దుర్గా దేశరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయ కమిటి సభ్యులు ఆలయం ముందు ప్రతి ఏడాది లాగే ఇల్లు లాగ టెంట్ వేసి నీళ్ళు,తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఘనంగా నిర్వహిస్తున్నారు జై మాతాజీ (దుర్గామాత ) ఆలయం కనుక దసరా పండుగా , బతుకమ్మ పండుగ ల సందర్భంగా ప్రతి రోజు రక రకాల పూజలను ఉదయం ,సాయంత్రం నిర్వహిస్తున్నారు. ఈ ఆలయానికి ప్రతి రోజు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు .

## ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో ఐసిడిఐఎస్ ఎక్స్టెన్షన్ అధికారినిగా

**బెజ్జూర్ మండలం సోమిని గ్రామానికి చెందిన ఆదివాసి బిడ్డ చందన శ్రీ**

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి కబీర్ అహ్మద్



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని బెజ్జూర్ మం డలం సోమిని గ్రామానికి చెందిన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుని కుమార్తె రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షల్లో ప్రభంజనం సృష్టించి సత్తా చాటారు.ఆదివాసి ముద్దుబిడ్డ చందన శ్రీ వెలు వడిన గ్రూప్ 2 ఫలితాలు ఉత్తీర్ణత సాధించి ఐసీడీ ఎస్ ఆఫీసర్గా ఎంపిక య్యారు. ఆదివాసీ బిడ్డ చందన శ్రీ, ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో ఐసీడీఎస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్గా ఎంపికయ్యారు. సోమని ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయుడి కుమార్తె అయిన చందన శ్రీ చిన్న ప్పటి నుంచే చదువుపై ఉన్న మక్కువ,ఏదో సాధించాలనే తపన తన ను ఈ స్థాయికి తీసుకొ చ్చిందని తెలిపారు. కుటుంబ సభ్యులు,గ్రామ స్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిఎం రాధాకృష్ణ అధ్యక్షతన సమీక్ష సమావేశం




మందమర్రి , సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన సోమవారం గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యు.సి నాయకులతో పదోవ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించారు. కార్మికుల సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘం ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ సహా పలువురు నాయకులతో సమీక్షా సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతు సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని అన్నారు. గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఉత్పత్తి లక్ష్య సాధనలో యూనియన్ నాయకులు ఎలా సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, కేకే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం సురేష్, సివిల్ ఎస్.ఇ రాము, డి.వై.పి.ఎం సందీప్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్,, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, సీనియర్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు గౌరవంగా సన్మానం.



లక్షెట్టిపేట, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)

పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయంలో 2012-13 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో ఆదివారము పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు గౌరవంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పిల్లలు ఎదిగినపుడు తల్లితండ్రులకు పుత్రోత్సాహం ఎలాగో, అలాగే విద్యార్థులు ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, రాజకీయనాయకులుగా ఎదిగినప్పుడే ఉపాధ్యాయులుగా మేము సంతోషపడతామని హితవు పలికారు. ఇన్నాళ్ళైన చదువు నేర్పిన గురువులను గుర్తుంచుకుని ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పరిచి నందుకు విద్యార్థులను అభినందించారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నేమరు వేసుకుంటూ సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ రాజన్న , రత్నాకర్, ఉపాద్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బండి సదానందం.

మందమర్రి , సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):



మందమర్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర యాదవ్ సంఘం అధ్యక్షుడు బండి సదానందం యాదవ్. మండలంలోని ఎర్రగుంట పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గ మాతను సోమవారం సదానందం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల వేడుకలు, పూజ కార్యక్రమాలకు గాను ఐదు వేల రూపాయలను నిర్వాహకులకు అందజేశారు.

## ప్రపంచ పర్యాటక "ఫోటోగ్రఫీ పోటీలలో" "ప్రథమ బహుమతి" పొందిన పి .సంపత్ కుమార్

**టూరిజం శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా నగదు, ప్రశంసా పత్రం**




మంచిర్యాల ,29,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి శాఖ నిర్వహించిన "ఫోట్గ్రఫీ పోటీలలో" పి .సంపత్ కుమార్ పొందారు . హైటెక్ సిటీలో ఉన్న శిల్పారామం లో సాంప్రదాయక వేదిక నందు జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం వేడుకలలో ప్రముఖుల చేతులమీదుగా ఈ అవార్డును పి .సంపత్ కుమార్ అందుకున్నారు మీరు తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరు అయిన టూరిజం శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు ఫోటోగ్రఫీ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన పి .సంపత్ కుమార్ కు అవార్డ్ కింద 50 వేల నగదు తో పాటు ప్రశంసా పత్రం అండ జేశారు . టూరిజం శాఖామాత్యులు జూపల్లి కృష్ణారావు గారి చేతుల మీదుగా.ఈ కార్యక్రమంలో డిజిపి జయేష్ రంజన్ (సీనియర్ ,ఐ ఎ ఎస్ ),సి ఎస్ టు ఐ టి శాఖ స్పెషల్ కమీషనర్ శ్రీమతి వల్లూరి క్రాంతి టూరిజం శాఖ, రమేష్ రెడ్డి చైర్మన్, టూరిజం అభివృద్ధిశాఖ, శ్రీమతి ప్రియాంక ,ఐ ఎ ఎస్ , కామన్ ఐ అండ్ పి ఆర్, ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు దిల్ రాజు లు పాల్గొన్నారు. ఈ అవార్డ్ గ్రహీత పి .సంపత్ కుమార్ సింగరేణి లో ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డుతో పాటు అనేక ప్రభుత్వ అవార్డులు పొందాడు. గతనెల రాష్ట్ర ప్రభుత్వ శాఖ ఐ అండ్ పి ఆర్ నిర్వహించిన పోటీలలో తృతీయ బహుమతి పొందాడు. 2024 లో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఇమేజి కొలీగ్ సొసైటీ యుఎస్ఎ వారు కూడా సంపత్ తీసిన ఫోటోలను గుర్తించి హాన్.ఫెల్లోషిప్ అవార్డును కూడా బహుకరించారు .గత నెల ఈ ఏడాది ఆగష్టు 19 న వరల్డ్ ఫోటోగ్రఫీ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందారు .

## రేషన్ డీలర్లకు 6 నెలల కమిషన్ బకాయిలు వెంటనే చెల్లించాలని

**జిల్లా కలెక్ట రేట్ ముం దు రేషన్ డీలర్లు నిరస న, వినతి పత్రం సమ ర్పణ రేషన్ డీలర్ల జిల్లా అధ్య క్షులు రేగుంట కేశవ్ రామ్**



సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ సమీకృత భవనం ముందు రేషన్ డీలర్లతో కలిసి నిరసన తెలిపిన రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షులు రేగుంట కేశవ రామ్ రేషన్ డీలర్ల మైనా మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు.అనంతరం జిల్లాలోని రేషన్ డీలర్లతో కలిసి డీలర్ల జిల్లా అధ్యక్షు లు రేగుంట కేశవ రామ్ మాట్లాడుతూ!కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండి ప్రజా పంపిణీ వ్యవస్థను నడుపుతు న్నామని అన్నారు.ప్రభు త్వాలు ఇస్తున్న చాలీచా లని కమిషన్లతో తమ కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామని అన్నారు. ప్రస్తుతము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాకు రావలసిన ఆరు నెలల కమిషన్ బకాయిలు చెల్లిం చకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారాని అన్నా రు.తెలంగాణలో అతిపెద్ద పండగలైనా బతుకమ్మ, దసరా,దీపావళికి కనీసం తమ కుటుంబీకులకు బట్టలు కొనుక్కోవటానికి పండగ చేసుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుచున్నామని అన్నారు. రేషన్ డీలర్లకు రావలసిన ఆరు నెలల కమిషన్ బకా యిలు వెంటనే చెల్లించాలి డిమాండ్ చేశారు.గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రేషన్ డీలర్లకు 5,000 వేల రూపాయలు గౌరవ వేత నం ప్రతినెల ఇస్తానని అధికారంలోకి వచ్చి రెండు సం వత్సరాలు గడుస్తున్నా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఇచ్చిన మాట ప్రకారం 5,000 వేల రూపాయల గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎన్నికల సమయంలో కింటాలు బియ్యానికి 300 రూపాయల కమిషన్ ఇస్తానని హామీ ఇచ్చి నేటికీ ఇవ్వడం లేదు వెంటనే 300 రూపాయల కమిషన్ పెంచి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి రేషన్ డీలర్ కు హెల్త్ కార్డులు పంపిణీ చేయాలి రేషన్ డీలర్ కుటుంబానికి హెల్త్ ఇన్సూరెన్స్ 25 లక్షలు వర్తింప చేయాలి అదే విధంగా ఎమ్మెల్యేస్ పెయింట్ వద్ద రేషన్ డీలర్లకు కింటాలుకు కిలో రెండు కిలోల చొప్పున తక్కువ వస్తున్నందున ఎమ్మెల్యే పాయింట్ వద్ద వే బ్రిడ్జిలు ఏర్పాటు చేసి రేషన్ డీలర్లకు తూకంలో తక్కువ రాకుండా చూడాలి అన్నారు.అలాగే హమాలీ చార్జెస్ ప్రభుత్వమేభరించా లని అన్నారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ రేషన్ డీలర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రేగుంట కేశవ్ రామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేరు శేషగి రిరావు,జిల్లా ఉపాధ్యక్షులు పైడి పురుషోత్తం,జిల్లా కోశాధికారి జాడే ఆత్మరావ్, పి శంకరయ్య, శ్రీనివాస్ గౌడ్, కుందారం గోపాల్, నారాయణ, కోబ్రాగడే విలాస్,జిల్లా నలుమూలల నుంచి అన్ని మండలాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

దండేపల్లి,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):



మండలంలోని సోమవారం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ పాటలతో మహిళలు పండుగ జరుపుకున్నారు. వాడవాడలో వద్ద పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఆట పాటలతో బతుకమ్మలు ఆడారు. ఇంటింటి నుండి బతుకమ్మలు తీసి గ్రామ నిమజ్జనం చేశారు.

## మండల యువకుడికి ఉత్తమ ట్రైనర్గా సర్టిఫికెట్ అందజేత



జైపూర్, సెప్టెంబర్ 29: (ప్రజా జ్యోతి)

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ శిక్షణలో జైపూర్ మండలానికి చెందిన ఓ యువకుడు ఉత్తమ ప్రతిభను కనబరిచి గౌరవం దక్కించుకున్నాడు,మండలంలోని టేకుమట్ల గ్రామ యువకుడు ఈగ సురేందర్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ (వ్యక్తిత్వ వికాసం) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన (టి టి టి డబ్ల్యూ ఎస్ 243) బ్యాచ్ శిక్షణలో మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ట్రైనర్ సర్టిఫికేట్ను అందుకున్నారు.35 రోజులపాటు ఆన్లైన్ జూమ్ క్లాసుల్లో ఉచితంగా వ్యక్తిత్వ వికాస పాఠాలు అభ్యసించిన ఆయన, అనంతరం 2 రోజుల ఆఫ్లైన్ శిక్షణలో లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ లో తన ప్రతిభను ప్రదర్శించారు. శిక్షణ ముగింపులో ఇంపాక్ట్ ఫౌండర్ గురూజీ గంపా నాగేశ్వరరావు స్వయంగా సర్టిఫికేట్ ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారు.అలాంటి వారికి సరైన దిశలో మార్గనిర్దేశం చేసి,తమ శక్తిపై నమ్మకం పెంపొందించి ఉన్న స్థితి నుండి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం కోసం ఈ కోర్సు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

## డిప్యూటీ కలెక్టర్గా జాసిన్త్ జోల్ బాధ్యతల స్వీకరణ



కొమురం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా జాసిన్త్ జోల్ బాధ్యతల స్వీకరణ అనంతరం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు

## బతుకమ్మ సందర్బంగా చీరల పంపిణీ

**(దసరా) సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఆగిడి లింగయ్య (శివ)**



జైపూర్: సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)

బతుకమ్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుమారుగా 400 చీరలు ఆడపడుచులకు పంపిణీ చేశారు,సోమవారం జైపూర్ మండలంలోని నర్వ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆగిడి లింగన్న (శివ) తన సొంత ఖర్చులతో చీరలు పంపిణీ చేసి అక్కడున్న యువకులతో సమావేశం అయ్యారు,చీరలు పంపిణీ తో పాటు ప్రతి సమస్యలో ప్రజలకు తోడు ఉండి ఆదుకుంటానని తెలిపారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఆడపడుచులకు మహిళలకు దసరా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని తెలిపారు,తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పండగ అయిన సద్దుల బతుకమ్మ ను అందరూ అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అన్నారు,ఈ దసరా పండుగను ప్రతి ఒక్కరూ వారి కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.

## బైబిల్ మరియు గిఫ్ట్ సెంటర్ షాపును ప్రారంభించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



కాగజ్నగర్ సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి )

కాగజ్ నగర్: పట్టణంలోని సర్ సిల్క్ లో కొందూరి వినయ్ కుమార్ గారి నూతన బైబిల్ మరియు గిఫ్ట్ సెంటర్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మాజీ కౌన్సిలర్ బాల్క శ్యామ్, మాజీ జడ్పీటీసీ నీరటి సత్యనారాయణ, ఐజాక్,తిరుపతి, రాకేష్, లడ్డు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలు కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలంటే...

**ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా పనిచేయాలని ఉత్పత్తి ఉత్పాదకతలను పెంచాలి**

**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం**

**సింగరేణియులకు దసరా దీపావళి సందేశం, శుభాకాంక్షలు**

మంచిర్యాల ,29,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



సింగరేణి సంస్థలు కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలంటే మనమంతా మరింత బాధ్యత యుతంగా పనిచేయాలని ఉత్పత్తి ఉత్పాదకతలను పెంచాలని మార్కెట్లో పోటీని ఎదుర్కోవడం కోసం కంపనీ తీసుకుని కొన్ని విధానపరమైన నిర్ణయాలకు మార్పులకు సంపూర్ణ సహకారం అందించాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం కోరారు .సింగరేణి కార్మికులకు, అధికారులకు ,వారి కుటుంబ సభ్యులకు కార్మిక సంఘాలకు, బతుకమ్మ, దసరా, అలాగే దీపావళి పండగల సందర్భంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇన్ బలరాం సోమవారం శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు , " సవాళ్లను ఎదుర్కొందాం గ్లోబల్ సింగరేణిగా ఎదుగుదాం " పేరిట బహిరంగ లేఖ రాశారు. పలు విషయాలను వెల్లడించారు . తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ, దసరా పండుగలను అత్యంత శోభాయానంగా భక్తిశ్రద్ధలతో పాటు ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకుంటామని ,ఈ ఉత్సాహానికి మరింత శోభను కల్పిస్తూ లాభాల వాటా బోనస్ ను కూడా పండుగకు ముందే మీ అందరికీ పంపిణీ చేయడం జరిగిందన్నారు . తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ ,దసరా పండుగలను అత్యంత శోభాయానంగా, భక్తి ,శ్రద్ధలతో పాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకుంటామని ఈ ఉత్సాహానికి మరింత శోభను కల్పిస్తూ లాభాల వాటా బోరసను కూడా పండుగకు ముందే అందరికి పంపిణీ చేయడం జరిగిందని సింగరేణి కార్మికులను ఉద్దేశించి ఆయన తెలిపారు. లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ సొమ్ములను, అదేవిధంగా త్వరలో చెల్లించబోయే దీపావళి (పిఎల్ఆర్) బోనస్ 1 లక్ష 3 వేలను కుటుంబ అవసరాలకు, భవిష్యత్తు అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు మార్కెట్లో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటున్నదని, మన ఉత్పత్తి ఖర్చు సగటున టన్నుకు 3500 ఉండగా, అమ్మక ధర 3900 గా ఉందని కానీ, కోల్ ఇండియా తో పాటు, ప్రైవేట్ కంపెనీలు మనకన్నా తక్కువ ధరకు బొగ్గును ఉత్పత్తి చేస్తూ మనకన్నా తక్కువ ధరకే అంటే 2 వేల ధరకే ఒక టన్ను బొగ్గును అమ్ముతున్నట్లు తెలిపారు. కాబట్టి ఇప్పటి వరకు దశాబ్దాల కాలంగా మన దగ్గర బొగ్గు కుంటున్న పెద్ద పరిశ్రమల వినియోగదారులు,, చిన్న చిన్న పరిశ్రమల వినియోగదారులు కూడా మన దగ్గర బొగ్గు కొనడానికి ఆసక్తిని చూపించడం లేదని గతంలో ఉన్న డిమాండ్ ఇప్పుడు తగ్గిపోయిందన్నారు . చిన్న పరిశ్రమల వారు తీసుకునే బొగ్గులో గత ఏడాది కంటే సగం కూడా తీసుకోవడం లేదని అన్నారు. పెద్ద పరిశ్రమలైన విద్యుత్ సంస్థల వారు కూడా మనతో ఉన్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, తక్కువ ధరకు బొగ్గు దొరికే చోటుకు వెళ్లాలని ఆలోచన చేస్తున్నారని, కొందరు కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతి కూడా కోరుతున్నారని, ఇది మన కంపెనీ పరంగా చూస్తే చాలా ఆందోళనకర పరిస్థితి అన్నారు. బొగ్గు అమ్మకం ధరను తగ్గించుకోవడమే తక్షణ పరిష్కారమని బొగ్గు అమ్మకం ధర తగ్గించాలంటే ఉత్పత్తి ధర కూడా తగ్గించుకోవాలని మనకు ఉన్న ఎనిమిది గంటల షిఫ్ట్ సమయంలో మన యంత్రాలను పూర్తిస్థాయిలో వాడి 8 గంటల సమయాన్ని సద్వినియోగం చేస్తే చాలని ఇప్పుడు ఉత్పత్తి చేస్తున్న దాని కన్నా దాదాపు 25 శాతం పూర్తిస్థాయిలో వాడి 8 గంటల సమయాన్ని సద్వినియోగం చేస్తే చాలన్నారు . ఇప్పుడు ఉత్పత్తి చేస్తున్న దాని కన్నా దాదాపు 25 శాతం ఎక్కువ ఉత్పత్తి చేయగలమని, కాబట్టి ఉత్పత్తి ఖర్చు ఆ మేరకు తగ్గుతుందని కోల్ ఇండియా కంపెనీల మాదిరిగా తక్కువ ధరకే మనం బొగ్గును అమ్మగలుగుతామని , అప్పుడు మన వినియోగదాల్లో మనం బొగ్గును కొంటారని సిఎన్ఎండి వివరించారు. ఈ విషయాలను తాను స్వయంగా వచ్చి మీకు వివరించడం జరిగిందని మల్టీ డిపార్ట్మెంట్ ద్వారా కూడా వివరించడం జరిగిందని, సింగరేణిలో ఉన్న సీనియర్ కార్మికులు,యువ కార్మికులు ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణించాలన్నారు. ఇక్కడ మరికొన్ని వాస్తవాలను కూడా ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ప్రస్తుతం మనము 38 గనులలో బొగ్గుతో ఉత్పత్తి చేస్తున్నామని మరో 5 ఏళ్లలో బొగ్గు నిలువలు తగ్గిపోవడం వల్ల 10 గనులు, మరో 10 సంవత్సరాల్లో మరో 10 గనులు మూతబడనుఉన్నాయని తెలిపారు .అయితే సింగరేణి ప్రాంతంలో అనగా తెలంగాణ ప్రాంతంలో ఉన్న అన్ని బొగ్గు బ్లాక్లులు సింగరేణికి చెందినవేనని , కొత్త చట్టాల ప్రకారం దేశంలో ఉన్న అన్ని బ్లాకులతో పాటు తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గు బ్లాక్ లను కూడా కేంద్ర బొగ్గు శాఖ వేలంపాట ద్వారా మాత్రమే కేటాయిస్తుందని, మనం కొన్ని సంవత్సరాలుగా వేలంపాటల్లో పాల్గొనడం లేదని కాబట్టి మనం కొత్త గనులు సాధించుకోలేకపోయామని, దీనివల్ల సత్తుపల్లి, కోయగూడెం వద్ద రెండు పెద్ద బ్లాక్ లను కోల్పోయినట్లు తెలిపారు. కార్మిక సంఘాలు, సింగరేణి యాజమాన్యం ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తే రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఇకపై సింగరేణి సంస్థ కూడా వేలంపాటలో పాల్గొనాలని కొత్త బ్లాకులను సాధించాలని ఆదేశించినట్లు తెలిపారు. సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల గురించి కూడా కొన్ని విషయాలు మీతో పంచుకోవాలనుకుంటున్నానని దేశంలో అనేక ప్రభుత్వ , ప్రైవేటు సంస్థలు వ్యాపార విస్తరణ రంగంలోకి అడుగుపెడుతున్నాయని ,సింగరేణి సంస్థ ప్రధానంగా బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీ అయినప్పటికీ మరో రెండు దశాబ్దాల తర్వాత పర్యావరణ చట్టాలు పరిస్థితుల వల్ల బొగ్గు వినియోగం పూర్తిగా తగ్గిపోవచ్చని అప్పుడు వేరే వ్యాపార మార్గాలు ఎంచుకోవడం కష్టతరం కనుక ఇప్పటినుంచే సింగరేణి సంస్థ ఇతర వ్యాపార మార్గాలను ఎంచుకుంటున్నదని తెలిపారు. సింగరేణి సంస్థకు సుస్థిరమైన ఆర్థిక భవిష్యత్తు ఉండాలని, 136 సంవత్సరాలు చరిత్ర గల సింగరేణి సంస్థ మరో వందేళ్లపాటు ఇదేవిధంగా నిలవాలని, గ్లోబల్ సింగరేణిగా ఎదగాలని ఈ వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టడం జరిగిందని తెలిపారు . ఈ వ్యాపార విస్తరణ చర్యలకు భారీ ఎత్తున నిధులు అవసరమై ఉంటాయి కాబట్టి వచ్చిన లాభాల్లో కొంత మొత్తాన్ని ఈ అవసరాల కోసం ప్రత్యేకించడం జరిగిందని, కార్మిక సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా హైదరాబాదులో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కూడా చేపట్టడం కోసం ప్రయత్నాలు ప్రారంభించామని, త్వరలోనే మన సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని హైదరాబాదులో ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి







**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి

స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన విడుదల అయినందున నిర్వహణలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వచ్చినందున నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రక్షణ ఏర్పాట్లు ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి అధికారులు ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రచార అంశాలను వెంటనే తొలగించాలని, మీడియాలో వచ్చే ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఎంపిక చేయబడిన జిల్లాలలో మూడు విడతలుగా, మిగతా జిల్లాలలో రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నోటీసు జారీ, ఓటర్ల జాబితా ప్రదర్శన, నామినేషన్ల దాఖలు, పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, అప్పీలు, అప్పీళ్ల పరిష్కరణ, అభ్యర్థిత్వం ఉపసంహరణ, పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, పోలింగ్ నిర్వహణ, రీపోల్ ఉన్నట్లయితే సంబంధిత ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు, ప్రకటన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు రాష్ట్ర అదనపు డి.జి.పి. మహేష్ భగవత్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి చర్యలకు తావు లేకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత, సి. సి. టివి పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్. పి. కాంతిలాల్ సుభాష్, అదనపు ఎస్.పి., జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ జాసిన్త జోల్, జిల్లా రెవెన్యూ అధికారులతో కలిసి హాజరయ్యారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం నిబంధనలను జిల్లాలో కచ్చితంగా అమలు చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రక్షణ ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్, ఎన్నికల సామాగ్రి, అదనపు సామాగ్రి సమకూర్చడం, బందోబస్తు, ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 విడతలలో జెడ్ పి టి సి, ఎం పి టి సి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేస్తామని, పోలింగ్ కొరకు అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్, ఇతర ఎన్నికల సంబంధిత ఇబ్బంది నియామకం చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదటి విడతలో 8 జెడ్ పి టి సి, 71 ఎం పి టి సి. స్థానాలకు, రెండవ విడతలో 7 జెడ్ పి టి సి, 56 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 5 మండలాలలో 114 గ్రామపంచాయతీలు, 944 వార్డులకు, రెండవ విడతలో 6 మండలాలలోని 113 గ్రామపంచాయతీలు, 992 వార్డులకు, మూడవ విడతలో 4 మండలాలలోని 108 గ్రామపంచాయతీలు, 938 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 15 మండలాలలో గల 335 గ్రామపంచాయతీలు, 2 వేల 874 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేస్తూ సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు రాష్ట్ర స్థాయి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు

కాసిపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)




కాసిపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ రాష్ట్ర స్థాయి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డుకి ఎంపికయ్యారు. జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీస్ (%జీజు%) వారు అందించిన ప్రతిష్టాత్మక జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డుకి ఎంపికై సోమవారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అవార్డు స్వీకరించారు. గత 12 సంవత్సరాల నుండి బోధనతో పాటు విద్యార్థుల అభివృద్ధికి చేసిన కృషికి గాను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఎంపికైన వారిని అవార్డుతో పాటు నగదు ప్రోత్సాహకంతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ వింగ్ కమాండర్ అనీష్ ఆంటోనీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు రావడం ఆనందంగా ఉందని, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తోడ్పాటు మరువలేనిదని, ఈ అవార్డు మరింత బాధ్యత పెంచిందని తెలిపారు.
ఈ సందర్భంగా అవార్డు గ్రహీత, ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ కు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదిపరాశక్తి ఆలయంలో అక్షరాభ్యాస పూజలు



మంచిర్యాల ,29,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా సిసిసి రాం నగర్ లో కొలువై ఉన్న భువనేశ్వరీమాత ఆదిపరాశక్తి దేవాలయంలో చదువుల తల్లి సరస్వతీ దేవి అమ్మవారు మూల నక్షత్రం రోజును పురస్కరించుకొని సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు చేశారు . చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారి మూల జన్మ నక్షత్రం కావడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ పిల్లలచేత అక్షరాభ్యాస పూజలు జరిపించారు. అమ్మవారి జన్మ నక్షత్రం అవడం చేత చిన్నారులచే అక్షర శ్రీకార పూజలు చేయిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత విద్యావంతులు, ప్రయోజకులు అవుతారని భక్తులు తరలివచ్చి తమ పిల్లలకు అక్షరాభ్యాస పూజలు చేయించారు. అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ నిర్వాహకులు వివేకానంద అన్ని వసతులు కల్పించారు .ఆలయ పూజారులు చిన్నారులకు పలక మీద ఆఆలు ఏబిసిడి లు దిద్దించి అక్షరాభ్యాసం ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాద్ చెందిన వేముల విరాజ్ రెడ్డి చిన్నారి తో పాటు పలువురు చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు చేశారు. ఆదిపరాశక్తి టెంపల్ కన్నుల పండుగగా భక్తుల సందడితో భవాని స్వాముల భజనలతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘు , సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీవోల అవినీతి బహిర్గతం

## కూలీల చెమటను దోచేస్తున్న అధికారులు

ఆసిఫాబాద్, కొమురం భీం ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జిల్లా

ఉపాధి హామీ పథకాన్ని పేదలకు మేలు చేసే సాధనంగా మార్చాల్సిన అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు (ఏపీవోలు) అవినీతి జాలంలో కూరుకుపోయారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రజల ఫిర్యాదుల ప్రకారం, ఏపీవోలు గ్రామస్థాయి సిబ్బందితో కుమ్మక్కై నకిలీ కూలీల పేర్లు నమోదు చేసి వేతనాలను మాయచేయడం, పనులు జరగకపోయినా బిల్లులు వేసి నిధులు దోచుకోవడం, కూలీల కష్టార్జిత వేతనాలను ఆలస్యం చేయడం వంటి అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపిస్తున్నారు. సోషల్ ఆడిట్లలో తేడాలు బయటపడుతున్నా, పైస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు మాట్లాడుతూ – "కూలీల చెమటను మింగేస్తున్న అవినీతి బాబులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పథకం ప్రయోజనం నీరుగారిపోతుంది" అని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల డిమాండ్ స్పష్టంగా ఉంది – అవినీతి ఏపీవోలపై విచారణ జరిపి, పేదలకు న్యాయం చేయాల

## ఆర్ఎంపీ నకిలీ డాక్టర్ల దోపిడీపై ఆందోళన

అసిఫాబాద్ కొమురం భీం జిల్లా క్రైమ్ రిపోర్టర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 29

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ డాక్టర్ పేరుతో నకిలీ వైద్యులు పెరిగిపోతున్నారు. వైద్య అర్హతలు లేకపోయినా, కొందరు వ్యక్తులు ఆర్ఎంపీ సర్టిఫికెట్ పేరుతో క్లినిక్లు నడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిజమైన వైద్య జ్ఞానం లేకపోవడం వల్ల గ్రామీణ పేద ప్రజలు మోసపోతున్నారు. డాక్టర్ అని నమ్మి చికిత్సకు వెళ్లిన రోగులు సరైన మందులు కాకుండా నకిలీ మందులు తీసుకోవడం వల్ల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతున్నదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కష్టార్జిత డబ్బును దోచుకోవడమే కాకుండా, ఆరోగ్యాన్ని కూడా నాశనం చేస్తున్న ఈ నకిలీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేస్తూ – వెంటనే నకిలీ ఆర్ఎంపీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నార

## అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**పాగేపల్లి రైతుల డిమాండ్.**



చెన్నూరు సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)

చెన్నూరు మండలం పాగేపల్లి గ్రామంలోని సమ్మక్క సారక్క ఫర్టిలైజర్ షాపు నిర్వాహకుడు కుమార్ ఆ గ్రామ రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, బూతులు తిట్టగా సోమవారం రోజున రైతులు పోలీసులకు పిర్యాదు చేశారు. పాగేపల్లి గ్రామానికి కేటాయించిన 266 యూరియా బస్తాలను గ్రామంలోని కాంగ్రెస్ నేత కుమార్ ఫర్టిలైజర్ షాపుకు అధికారులు పంపించగా యూరియాను రాత్రికి రాత్రే అక్రమంగా అమ్ముకున్న వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశం కాగా, అధికారులకు రైతులు పిర్యాదు చేసారనే నెపంతో షాపు నిర్వాహకుడు ఆదివారం రోజున రాత్రి గ్రామ రైతులపై కుటుంబసభ్యులతో కలిసి గొడవకు దిగడమే కాకుండా వారిపట్ల భూతులతో రెచ్చిపోయినట్లు రైతులు పేర్కొన్నారు. యూరియా అందుబాటులో లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతుంటే గుట్టుచప్పుడు కాకుండా షాపు నిర్వాహకుడు అమ్ముకోవడమే కాకుండా కనీస మర్యాదను మరిచి వారిని అసభ్య పదజాలంతో దూశించడంపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ గ్రామానికి కేటాయించిన యూరియాను దొడ్డిదారిన అమ్ముకున్న ఫర్టిలైజర్ షాపు నిర్వాహకుడిపై రెండు రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు శాకాపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

# పెద్ద పైరసీని పట్టుకున్న పోలీసులు



**హైదరాబాద్ :** ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఇండస్ట్రీని పైరసీ భూతం వెంటాడుతూనే ఉంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే హై క్వాలిటీతో ఆన్ లైన్‌లో మూవీస్ లింక్స్ వచ్చేస్తున్నాయి. తాజాగా తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పైరసీపై ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశారు. ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు.ఈ ముఠా సభ్యులు తెలుగు, హిందీ, తమిళం సహా అనేక భాషల సినిమాలను రిలీజ్ అయిన రోజే థియేటర్లలో రికార్డు చేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు ఈ పైరసీ వల్ల ఇండస్ట్రీకి దాదాపు రూ.22 వేల కోట్ల నష్టం జరిగినట్లు తెలిపారు.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం... 'ఈ పైరసీ గ్యాంగ్ చాలా కాలంగా యాక్టివ్‌గా ఉంది. ముఠా సభ్యులు చాలా కాలంగా సినిమాలను సీక్రెట్‌గా థియేటర్లలో హిడెన్ కెమెరా ద్వారా రికార్డ్ చేసి వాటిని టెలిగ్రామ్, ప్రోటాన్ మెయిల్ వంటి ప్లాట్ ఫామ్స్‌లో అప్‌లోడ్ చేసే వారు. అరెస్టైన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్, పరిసర ప్రాంతాల వారే. వారి నుంచి ల్యాప్‌టాప్స్, హార్డ్ డిస్కులు, ఇంటర్నెట్ డివైస్‌లు, ఇతర సాంకేతిక సామగ్రి స్వాధీనం చేసుకున్నాం.' అని చెప్పారు. గత 18 నెలల్లో ఈ నెట్వర్క్ 40కి పైగా తెలుగు సినిమాలను లీక్ చేసినట్లు చెప్పారు పోలీసులు. 'థియేటర్‌లో రిలీజ్ కాగానే అవి అక్రమ వెబ్ సైట్లలోకి అందుబాటులోకి వచ్చేవి. ఈ ముఠా అంతర్జాతీయ పైరసీ ప్లాట్ ఫాంలతో '1ఎజీఎతిశ్రీఓం' వంటి వెబ్‌సైట్లతో కూడా సంబంధం కలిగి ఉంది. వారి క్రిప్టో వాలెట్ ట్రాన్సాక్షన్స్ ట్రాక్ చేసి లొకేషన్‌ను ట్రేస్ చేశాం.' అని వెల్లడించారు.తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ యాంటీ వీడియో పైరసీ సెల్ కంప్లైంట్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే, 'హ్యాష్ ట్యాగ్ సింగిల్' సినిమా పైరసీపైనా గతంలో పోలీసులకు ఫిర్యాదు అందింది. జులై 3న వనస్థలిపురానికి చెందిన కిరణ్‌ను అరెస్ట్ చేసి విచారించగా.. ఈ పైరసీ ముఠా దుబాయ్, నెదర్లాండ్, మయన్మార్‌లో ఉన్నట్లు గుర్తించారు. అలాగే, ఈటీవీ విన్ కంటెంట్ పైరసీ చేసి అమ్ముకున్న మరో నిందితుడిని సైతం అరెస్ట్ చేశారు. థియేటర్లలో ప్లే అయ్యే శాటిలైట్ కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను క్రాక్ చేసి... ఏజెంట్లకు రికార్డ్ కెమెరాలు అందజేసి రహస్యంగా ఎలా రికార్డ్ చేయాలో నేర్పిస్తున్నారు. అలాగే, వారికి టికెట్స్ బుక్ చేసి థియేటర్లలోనూ రికార్డు చేయిస్తున్నారు. చొక్కా జేబులు, పాప్ కార్న్ డబ్బా, కోక్ టిన్లలో కెమెరాలు పెట్టి మూవీ షూట్ చేస్తున్నారు. ఏజెంట్లకు కూడా క్రిప్టో కరెన్సీ రూపంలోనే కమిషన్ అందిస్తున్నట్లు గుర్తించారు. ఈ ముఠా అరెస్ట్ కావడం సినీ పరిశ్రమకు గుడ్ న్యూస్ అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధి అన్నారు. 'కేవలం 2024లోనే పైరసీ వల్ల రూ.3,700 కోట్లు నష్టపోయాం. ఈ గుంపు సౌత్ ఇండియన్ సినిమాలపై తీవ్ర ప్రభావం చూపుతూనే ఉంది.' అని చెప్పారు. మూవీ పైరసీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. నిందితులకు ఏడేళ్ల జైలు, జరిమానా విధిస్తామని అన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడాలి

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి :** ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు.సోమవారంధర్మపురి మండలంలోని వివిధ గ్రామాల్లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు కార్యకర్తలు నాయకులు సుమారు 5 వందల మంది రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని చేస్తున్న అభివృద్ధి కి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు.ఎన్నికల్లో గెలిచిన ఓడిన ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందని,పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అర్హతను బట్టి సముచిత స్థానాన్ని కల్పిస్తామని,రాష్ట్ర ముఖ్యమంత్రి నా పైన నమ్మకం ఉంచి నలుగు శాఖల బాధ్యతలు నా పైన ఉంచడమే కాకుండా నల్గొండ జిల్లాకు ఇంచార్జిగా నాకు బాధ్య తలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఒక దళిత నాయకుడిని ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కన కూర్చునే అవకాశం నాకు దక్కిందని,తన గెలుపు కొరకు పార్టీ నాయకులు ఏ విధంగా కష్టపడ్డారో మీ మీ గ్రామ ఎంపీటీసీ, జడ్పీటీసీ సర్పంచుల గెలుపు కొరకు అదే విధంగా కార్యకర్తలు కష్టపడాలని కొని యాడారు. ఈ పోలీసు బందోబస్తులు,ఆడంబరాలు శాశ్వతం కాదని కార్యకర్తల ప్రేమ అభిమానాలే శాశ్వతమని,కార్యకర్తలు నాయకులు అందరూ కష్టపడి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లిగూడెం బస్తీలో ఘనంగా ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవాలు



**హైదరాబాద్ :** ;రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) బోడుప్పల్ మునిసిపాలిటి పరిధి లోని చెంగిచెర్ల నగరంలోని బొల్లిగూడెం బస్తీ పరిధిలోని లక్ష్మారెడ్డి కాలనీలో ఛత్రపతి శివాజీ శాఖ ఆధ్వర్యంలో, సంఘం స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, విజయదశమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో 22 మంది మహిళలు, బాలికలు మరియు 75 మంది పురుషులు పాల్గొనడం విశేషం. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా మోతీలాల్ (డిప్యూటీ స్థపతి, వైటీడీఏ), ముఖ్య వక్తగా పి. రాము యాదవ్ (ఉప్పల్ భాగ్ ఐటీ మిలన్ ప్రముఖ్) హాజరయ్యారు. అలాగే చెంగిచెర్ల నగర సంఘచాలక్ శ్రీ శివతేజ , లక్ష్మారెడ్డి కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి ,సూరజ్ నగర్ కాలని చేర్మెన్ డాక్టర్ మహేశుని లక్ష్మయ్య నేత, చంగిచర్ల సంఘ్ చాల్ శివ తేజ, బొల్లిగూడెం బస్తీ ప్రముఖ్ రుకుం కుమార్ కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా పి. రాము యాదవ్ మాట్లాడుతూ విజయదశమి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఇది సంప్రదాయ విలువలను కాపాడటమే కాక సమాజంలో ధైర్యం, సంకల్పబలం పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. అలాగే సంఘం నిర్దేశించిన పంచ పరివర్తన ? సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ జాగరణ, పౌర బాధ్యతలు గురించి విశదీకరించారు.సంఘం ప్రారంభమైనప్పటి నుండి సమాజ పరివర్తన కోసం చేస్తున్న కృషిని గుర్తు చేస్తూ, ఈ 100వ వార్షికోత్సవ వేడుకలు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయని ఆయన అన్నారు. సమాజంలో స్థిరమైన మార్పు కోసం ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ విజయదశమి ఉత్సవం సంఘం శతాబ్ది ఉత్సవాలలో ఒక మైలురాయిగా నిలిచి, సమాజంలో ఐక్యత, చైతన్యం మరియు సాంస్కృతిక పరిరక్షణకు తోడ్పడుతున్దన్నారు.

## కదం తొక్కిన ఆదివాసులు

**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాచలంలో ఆదివాసీలు కదం తోక్కారు..లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని చలో భద్రాచలం పేరిట పిలుపునిచ్చిన ఆదివాసి జేఏసీ సంఘాలు ఆ మేరకు ఈరోజు ధర్మం యుద్ధం పేరిట భద్రాచలం పట్టణం లోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు..ఐతే ఈ సభకు అంచనాలకు మించి ఆదివాసీలు హాజరవడంతో సభా ప్రా?ంగణం కిక్కిరిసిపోయింది..సుమారు 50 వేలకు పైచిలుకు ఆదివాసికి చెంధిన 9 తెగల ప్రజలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చారు.భద్రాచలం చెరుకున్న ఆదివాసీలు ముందుగా గిరిజన సాంప్రధాయ నృత్యాలతో బ్రిడ్జి సెంటర్ నుంచి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి సభను ప్రారంభించారు..పెద్దయెత్తున ఆదివాసీలు పోలోగొన్న ఈ కార్యక్రమంలోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగానే వందల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు భద్రాద్రి పోలీసులు.. ధర్మ యుద్ధం నిర్వహించిన సభకు హాజరైన ఆదివాసీ సంఘాల నాయకులు మరియు అధివాసి మాజీ ఎమ్మెల్యేలు పోల్గొని వారు మాట్లాడుతు......ప్రస్థుతం ఎస్ టి రిజర్వేషన్లు పొందుతున్న బంజారా, లంబాడా, సుగాలీ వర్గాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని...వీరు గిరిజనులు కాదని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వలస వచ్చి ఇక్కడి అసలైన గిరిజనుల హక్కులను కొల్లగొట్టారని ఆరోపిం చారు. అంతకు ముందు వారు బీసీ జాబితాలో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్ లో విలీనమైన సందర్భంలో ఆంధ్రా ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉందని, ఆ సమయంలో లంబాడా, సుగాలీలను ఏపీ ప్రాంతం లో ఎస్టీలుగా గుర్తించారని తెలిపారు. కానీ హైదరాబాద్ స్టేట్లో కాదని స్పష్టం చేశారు. తర్వాతి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ మూడు వర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చిందని వివరించారు. ఇప్పుడు మళ్లీ తెలంగాణ, ఏపీలు రెండు రాష్ట్రాలుగా విడిపోయినందున తెలంగాణలోని బంజారా, లంబాడా, సుగాలీలను తిరిగి బీసీ జాబితాలో చేర్చేలా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.. చట్టబద్ధత లేకుండా తమకి రావాల్సిన హక్కులను పొందుతున్న లంబాడి సోదరులు మాపై ఆదిపత్యానికి తెరలేపారని.. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే తమ ఉద్యమం వువ్వెత్తునా కోనసాగుతోంధని,మీాకు అంటగాకే కొంతమంది రాజకీయ నాయకులు కుట్రలకి పాల్పడితే భవిష్యత్ లో మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు..

## భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ అభివృద్ధికి యువత కృషి చేయాలి

### సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు,డా. కమలాకర్

**సిర్పూర్(టి): సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి కబీర్ అహ్మద్:**



భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ అభివృద్ధికి యువత కృషి చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొం డగుర్ల కమలాకర్ అన్నా రు. ఆదిలాబాద్ లో భగత్ సింగ్ 118 వ జయంతినీ పురస్కరించుకొని పత్రిక సమావేశంలో మాట్లాడు తూ! ప్రకటన విడుదల చేశారు.విద్యార్థులు వారి లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థాయికి చేరాల న్నారు మరియు యువత వారికి ఇష్టమైన రంగంలో పూర్తి నియమ నిబంధ తతో పనిచేసినప్పుడు దేశ అభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. మతత త్వం, కులతత్వం కు వ్యతిరేకంగా దేశ అభివృద్దే సమిష్టి లక్ష్యంగా ముందు కెళ్లాలన్నారు.విద్యార్థులు యువత చెడు వ్యసనా లకు బానిస కావద్దన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరం గా ఉండాలన్నారు.మత్తు పదార్థాలు జీవితాలను చిదిమేస్తాయన్నారు. మత్తు పదార్థాలు తీసుకో వడం వల్ల కుటుంబాలు చిత్తు అవుతాయన్నారు. విద్యార్థులు యువత గంజాయి,డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. గంజాయి, డ్రగ్స్,మత్తు పదార్థాల నిర్మూలన కొరకు ప్రభుత్వ నియమ నిబంధ నలు పాటిస్తూ,ప్రభుత్వ అధికారులకు,పోలీస్ యంత్రాంగానికి ప్రతి ఒక్కరూ సహకరించా లన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు రాక మహిళ ల ఇబ్బందులు



**కౌటాల 30 సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి)**

కౌటాల మండలం లోని మొగడు దగ్గ డు గ్రామంలో ఈరోజు మిషన్ భగీ రథ నీళ్ల కోసం ఖాళీ బిందెలతోరోడ్డెక్కిన మహిళలు ఈరోజు నిరసన తెలిపారు వర్షకాలంలో నీళ్ల ఎంత కరువు గా ఉంటాయా ఇప్పుడే ఇంత ఇబ్బందిలో పడితే రాబోయే ఎండాకాలం పరిస్థితి ఏంటిది అంటూ మహిళలు నీళ్ల కోసం ఇబ్బందులు తప్పవని భయంతో ఆందోళన చెందుతున్నారు ఇప్పటికే మూడు వారాల నుండి నీళ్లు రాలేని పరిస్థితిలో ఉండగా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు ఈ సమస్యను ఎంబడి పరిష్కరించాలని మొగగాడ్ దగడ్ మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన తెలిపారు..

## త్రిశక్తి అమ్మ ఆలయంలో తులాభారాలు, అక్షరాభ్యాసాలు

**కోరుట్ల :** తెలంగాణకే తలమానికంగా కోరుట్లలో కొలువు దీరిన త్రిశక్తి అమ్మవారి ఆలయంలో తులాభారాలు,సామూహిక అక్షరా భ్యాసాలు అత్యంత వైభవంగా నిర్వహించగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి అమ్మ వారి ఆలయనీలో సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులాభారాలు, అక్షర అభ్యాసాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మొట్టమొదటగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావు పేట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టరైన రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన భోగ రాజశేఖర్ – తేజస్విని దంపతుల కుమారుడు షహిష్ణవ్ తులాభారంతో మొదలై కోరిన కోర్కెలు తీర్చే భక్తులకు కొంగుబంగారమైన బెల్లంతో తులాభారాలు చేపట్టి అక్షర అభ్యాసాలు చేయించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు తులాభారం కొంగుబంగారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, త్రిశక్తి అమ్మ వారి సేవా సమితి సభ్యులు కటుకం గంగారాం, పసులోటి వెంకటేశం, శంకర్, చింత కృష్ణ, చింత లక్ష్మీనారాయణ, గోపాల్, కటుకం రాజశేఖర్, కట్ట ప్రవీణ్ తదితరులలతో పాటు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని త్రిశక్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## గ్రీవెన్స్ డే : బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## పవిత్రమైన పండగల వేళ ఎలక్షన్ ట్రైనింగ్ క్యాంపులు తగదు

### రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని తప్పు పట్టిన విశ్వహిందూ పరిషత్

### ఏ హిందూ వ్యతిరేక చర్య అని ఆరోపణ

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ ట్రైనింగ్ క్యాంపులకు రావాలని ఆగమేఘాలపై ఆదేశాలు జారీ చేయడం సరైన నిర్ణయం కాదని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 29వ తేదీన మూల నక్షత్రం, అమ్మవారికి పవిత్రమైనటువంటి శుభదినం కావడం ... అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ అయిన బతుకమ్మ సంబరాలు జరుగుతున్న శుభ సందర్భంగా వాటన్నిటిని రద్దు చేసుకొని ట్రైనింగుకు రావాలని ఆదేశాలు జారీ చేయడం తగదని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఎలక్షన్ కమిషన్ తీరును తప్పుపట్టారు. ఇది హిందూ వ్యతిరేక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్లు నిర్వహించుకోవాల్సిందేనని, అయితే పండగ తర్వాత వారికి ట్రైనింగ్ ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉద్యోగులు, మహిళలు అందరు కూడా సెలవుల రీత్యా వారి వారి స్వగ్రామాలకు వెళ్లారని అన్నారు. బంధుమిత్రులతో కుటుంబమంతా సంతోషంగా పండగలు చేసుకునే మూడ్ (ఆలోచన) లో ఉన్నారని చెప్పారు. అయితే ఇప్పటికిప్పుడు పండుగలు, బతుకమ్మ సంబరాలు వాయిదా వేసుకుని ట్రైనింగ్ కు రావాలని ఎలక్షన్